### వరదల్లో చిక్కుకున్న భారత మహిళా క్రికెటర్..

## కాపాడిన ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు!

ఢిల్లీ: భారీ వర్షాల కారణంగా గుజరాత్‌ను వరదలు ముంచెత్తాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. వరద నీరు పోటెత్తడంతో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. కనీస అవసరాలకు నోచుకోని దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. ఇక వడోదరలో పరిస్థితులు మరీ దారుణంగా ఉన్నాయి. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు విశ్వమిత్రి నదికి వరద పోటెత్తింది. దీంతో నది కట్టలు తెంచుకుంది. ఈ వరదల్లో భారత మహిళా క్రికెటర్, స్పిన్నర్ రాధా యాదవ్ ఫ్యామిలీ చిక్కుంది. ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ఆమె కుటుంబాన్ని కాపాడాయి. ఈ విషయాన్ని ఆమె స్వయంగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్నారు. "వడోదరలోని రోడ్లన్నీ జలమయం అయ్యాయి. మేమంతా అందులో చిక్కుకుపోయాం. విపత్కర పరిస్థితుల్లో చిక్కుకున్న మమ్మల్ని రక్షించిన ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలకు ధన్యవాదాలు" అని ఆమె తన పోస్టులో పేర్కొన్నారు.

### నాలుగు రోజులుగా భారీ వర్షాలు.. 28 మంది మృతి

గుజరాత్ రాష్ట్రవ్యాప్తంగా గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో మృతుల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటివరకు 28 మంది మృతిచెందినట్లు అధికారులు వెల్లడించారు. 18వేల మంది నిరాశ్రయులను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు తెలిపారు. రాష్ట్ర సీఎం భూపేంద్ర పటేల్‌తో ఇప్పటికే ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి అవసరమైన సాయం చేస్తామని ప్రధాని భరోసా ఇచ్చినట్లు తెలుస్తోంది.

### ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

## ముగ్గురు మావోయిస్టులు మృతి

హైదరాబాద్: మావోయిస్టులకు మరోసారి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయారు. జిల్లాలోని అబూజ్‌మడ్ అటవీప్రాంతంలో మావోయిస్టుల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ఎదురుపడిన నక్సల్స్.. భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు. ఈ క్రమంలో పోలీసుల ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఇంకా ఆ ప్రాంతంలో ఇరు పక్షాల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని చెప్పారు. మృతులను గుర్తించాల్సి ఉన్నదని వెల్లడించారు. 2026 మార్చినాటికి నక్సల్ హింస నుంచి దేశానికి విముక్తి కల్పిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ నెల 25న ప్రకటించిన విషయం తెలిసిందే. ఛత్తీస్‌గఢ్‌లో యాంటీ నక్సల్ ఆపరేషన్స్‌పై జరిగిన సమావేశం అనంతరం మాట్లాడుతూ.. వామపక్ష తీవ్రవాదంపై అంతిమ దాడికి సమయం వచ్చిందని చెప్పారు. మన దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థకు అతి పెద్ద సవాల్ నక్సలిజమని తెలిపారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఈ సవాల్‌ను స్వీకరించిందని, ఆయుధాలు పట్టినవారిని ప్రధాన జీవన స్రవంతిలోకి తేవడానికి ప్రయత్నించిందని చెప్పారు. నక్సలిజం వల్ల గత నాలుగు దశాబ్దాల్లో 17,000 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. నక్సల్ నేతలను మట్టుబెట్టామని తెలిపారు.

## పత్తి రైతులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్

అమరావతి: రాష్ట్రంలో రైతులు పండించిన పత్తినంతా సీసీఎల్ కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఏపీ మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత పేర్కొన్నారు. రాష్ట్రంలో పత్తి సాగు, ఉత్పత్తి పెరగడంతో పాటు రైతులకు ఆర్థిక భరోసా కలిగేలా నూతన వంగడాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలో రైతుల దగ్గర పత్తి కొనుగోలు చేస్తేనే సెస్ తొలగిస్తామని పత్తి స్పిన్నింగ్, జిన్నింగ్ వ్యాపారులకు మంత్రులు స్పష్టం చేశారు. పత్తి రైతుల దగ్గర మొత్తం పంట కొనుగోలు చేసేలా సీసీఎల్ కు, కేంద్రానికి లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలో వివిధ శాఖల అధికారులతో కలిసి పత్తి పరిశ్రమ సమస్యలపై మంత్రులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్రంలో 2017-18లో 20.50 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి జరగ్గా, 2023-24లో 11.58 లక్షల బేళ్ల ఉత్పత్తికి తగ్గిపోయిందన్నారు. ప్లాస్టిక్, గోనె సంచుల్లో పత్తిని ప్యాకింగ్ చేయడం వల్ల జిన్నింగ్ సమయంలో వ్యర్థాలు బయటపడుతున్నాయన్నారు. దీని వల్ల పత్తి నాణ్యత దెబ్బతినడంతో పాటు ధర కూడా తగ్గుతోందని, దీనివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని మంత్రి అన్నారు.

### వంద శాతం ఈ- క్రాప్‌తో పత్తి రైతులకు మేలు : మంత్రి అచ్చెన్నాయుడు

ఈ- క్రాప్‌లో తప్పనిసరిగా పత్తి రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ- క్రాప్‌లో నమోదు చేసిన పంటనంతా సీసీఐ కొనుగోలు చేయాలని ఆ సంస్థ ప్రతినిధికి స్పష్టం చేశారు. అదే సమయంలో ఈ క్రాప్‌లో నమోదు వల్ల ప్రభుత్వం అందించే ఫలాలతో లబ్ధిపొందొచ్చునని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పత్తి దిగుడులు పెంపుదల, వ్యర్థాల నివారణపై మహారాష్ట్ర, తెలంగాణలో పరిస్థితులు అధ్యయనం చేసి తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. పత్తి సేకరణలో ప్లాస్టిక్ వినియోగంపై నివారణకు జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లర్లు ముందుకు రావాలన్నారు. ప్లాస్టిక్ సంచుల్లో వచ్చే పత్తిని కొనుగోలు చేయబోమని రైతులకు తేల్చి చెప్పాలన్నారు. ప్రభుత్వం కూడా ప్లాస్టిక్ వినియోగంపై ఉక్కుపాదం మోపుతుందన్నారు.

## వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి మోపిదేవి, బీద మస్తాన్ రావు రాజీనామా

మొదటి పేజి తరువాయి

ఆయన రిజైన్ చేశారు. ఆయనతో పాటు మరో ఎంపీ బీద మస్తాన్ రావు కూడా రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈమేరకు వీరిద్దరూ ఈ రోజు రాజ్యసభ చైర్మన్ ను కలిసి, రాజీనామా లేఖలను అందజేశారు. అనంతరం వైసీపీకి గుడ్ బై చెబుతున్నట్లు మోపిదేవి వెంకటరమణ ప్రకటించారు. తన రాజీనామాకు చాలా కారణాలు ఉన్నాయన్న మోపిదేవి వెంకటరమణ.. చాలా రోజుల పాటు ఆలోచించాకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. గెలుపైనా ఓటమైనా స్థానిక రాజకీయాల్లో ఉండడమే తనకు ఇష్టమని చెప్పుకొచ్చారు. రాజ్యసభకు రావడం తనకు ఇష్టంలేదన్నారు. త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. టీడీపీలో తనకు ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారనేది త్వరలోనే తెలుస్తుందని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని ఈ సందర్భంగా మోపిదేవి స్పష్టం చేశారు.

### వ్యక్తిగత కారణాలే.. బీద మస్తాన్ రావు

మోపిదేవి వెంకటరమణతో కలిసి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన బీద మస్తాన్ రావు స్పందిస్తూ.. వ్యక్తిగత కారణాల వల్ల పార్టీకి, పదవికి రాజీనామా చేసినట్లు చెప్పుకొచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. ఏ పార్టీలో చేరాలనేదానిపై తన అభిమానులు, కార్యకర్తలతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని వివరించారు. ఇప్పటి వరకు సహకరించిన వైసీపీ అధినేత జగన్ కు, పార్టీ కార్యకర్తలకు ఈ సందర్భంగా బీద మస్తాన్ రావు కృతజ్ఞలు తెలిపారు.

## ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి చేయాలి ..

మొదటి పేజి తరువాయి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు సూచించారు. తాగునీరు, జల్ జీవన్ మిషన్, పారిశుద్ధ్యం, జాతీయ రహదారులు, గ్యాస్ పైపులైన్ల నిర్మాణం, రైల్వే ప్రాజెక్టులు, అమృత్ -2.0 వంటి ప్రగతి అంశాలపై బుధవారం ఢిల్లీ నుండి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో ప్రధాని నరేంద్ర మోదీ వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. పారిశుద్ధ్య నిర్వహణ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పలు రైల్వే, రోడ్డు ప్రాజెక్టులు, నూతన పైపులైను నిర్మాణ ప్రాజెక్టులను కూడా సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రధాని సిఎస్‌లను ఆదేశించారు. అటల్ మిషన్ ఫర్ రెజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్సఫర్మేషన్ 2.0 (అమృత్ 2.0)కింద పట్టణాల్లోని ప్రతి ఇంటికి సురక్షిత తాగునీటి సౌకర్యాన్ని కల్పించడం, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్రాజెక్టులు, తాగునీటి వనరుల చుట్టూ పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ప్రధాని ఆదేశించారు.

## 25 కోట్లు ఖర్చు చేసి 8 ఏళ్లపాటు కడితే.. ఏడాదికే కుంగుతున్న బ్రిడ్జి

మొదటి పేజి తరువాయి

మంత్రి చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభం కూడా చేశారు. ఎలాగైతేనేం మన కష్టాలు తీరాయని జనం అనుకునేలోపే సదరు బ్రిడ్జి కుంగిపోవడం మొదలుపెట్టింది. వాహనంతో బ్రిడ్జి ఎక్కితే వైబ్రేషన్స్ ఏర్పడడంతో వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు. నాసిరకం పనుల కారణంగా ఏడాది కూడా పూర్తికాకముందే బ్రిడ్జి రిపేర్ కు వచ్చిందని మండిపడుతున్నారు. నిజాంసాగర్ మంజీరా నదిపై నిజాంసాగర్ మండల కేంద్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన బ్రిడ్జి పరిస్థితి దారుణంగా మారింది. ఎప్పుడు కూలిపోతుందోనని జనం, వాహనదారులు భయపడుతున్నారు. నిజాంసాగర్ మండల కేంద్రంలో 2016లో నాటి బీఆర్ఎస్ సర్కారు ఓ హైలెవెల్ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసింది. పనులు కూడా మొదలయ్యాయి. అప్పటి నుంచి సాగి సాగి 2023 నాటికి పూర్తయ్యాయి. దాదాపు రూ.25 కోట్ల ప్రజాధనం ఈ బ్రిడ్జి నిర్మాణంపై ప్రభుత్వం వెచ్చించింది. 2023 మార్చి 15న అప్పటి మంత్రి కేటీఆర్ ఈ బ్రిడ్జిని ప్రారంభించారు. అయితే, ప్రారంభించి ఏడాది గడిచిందో లేదో బ్రిడ్జి బీటలు వారడం మొదలుపెట్టింది. వంతెనకు ఇరువైపులా రోడ్డు కుంగిపోయింది. దీంతో వంతెనపై ప్రయాణించడానికి వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వంతెనకు పగుళ్లు ఏర్పడడంతో జనం పలుమార్లు ఫిర్యాదు చేయగా.. అధికారులు సదరు కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేశారు. దీంతో కాంట్రాక్టర్ తాత్కాలికంగా మరమ్మతులు చేసి మమ అనిపించాడు. ఈ బ్రిడ్జి పై నుంచి వెళుతుంటే వైబ్రేషన్స్ వస్తున్నాయని, కూలిపోతుందేమోనని భయం కలుగుతోందని వాహనదారులు వాపోతున్నారు.

# వద్దు జగన్... ఉండొద్దు జగన్ !



మొదటి పేజి తరువాయి

పోలవరాన్ని జగన్ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదని, అందుకే 2021 నాటికే పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్ కాస్తా ఈ రోజుకీ ఏమీ కాకుండా ఉండిపోయింది అని అన్నారు. కేంద్రం పోలవరానికి ఎనిమిది వేల కోట్లు వైసీపీ హయాంలో ఇస్తే అందులో నాలుగు వేల కోట్లు మాత్రం ఖర్చు పెట్టి నాసి రకం పనులు చేశారని మిగిలిన నాలుగు వేల కోట్లు ఇతర నిధులకు మళ్ళించుకున్నారని చంద్రబాబు విమర్శించారు. అంతే కాదు వైసీపీ ప్రభుత్వం అవగాహన రాహిత్యంతో కాఫర్ డ్యామ్ ని కూడా ఇబ్బంది పెట్టారని దాంతో గ్యాప్ 1 కొట్టుకుపోయేలా చేశారన్నారు. దీంతో చరిత్రలో ఎప్పుడూ రానంత నష్టం జరిగిందన్నారు. దీంతో వైసీపీ సర్కార్ కట్టిన గైడ్ బండ్ కూడా కుంగి పోయిందన్నారు. ఇలా పోలవరానికి దారుణమైన నష్టం వైసీపీ ప్రభుత్వం ఏలుబడిలోనే వచ్చిందని చంద్రబాబు ఆరోపించారు. అంతే కాదు అమరావతి రాజధానిలో ఎంత గబ్బు చేయాలో అంతా చేశారని ఫలితంగా ఆ గబ్బుని తీయడానికి ఏకంగా 35 కోట్ల రూపాయలను ఖర్చు చేయాల్సి వస్తోందని అన్నారు. జగన్ పాలన వల్లనే అధికారులు కూడా ఢిల్లీ వీధులలో తలెత్తుకోలేని పరిస్థితి వచ్చిందని చంద్రబాబు అన్నారు. జగన్ అసలు రాజకీయ పార్టీని నడపడానికి కూడా అర్హుడు కాదని చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. గతంలో బూతులు వినిపించేవని ఇపుడు ఎవరైనా ఎక్కడైనా వింటున్నారా అని ఆయన ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో అందరికీ స్పించేవని ఇపుడు ఎవరైనా ఎక్కడైనా వింటున్నారా అని ఆయన ప్రశ్నించారు. తమ ప్రవేచ్చ ఉందని అందరూ ప్రశాంతంగా ఉన్నారని అన్నారు. ఇక పోలవలో వైఎస్సార్ రం విషయంహయాంలో కేవలం కాలువలే తవ్వాలని రోశయ్య ఏమీ చేయలేదని కిరణ్ కుమార్ రెడ్డి టెండర్లను పిలిచారని తాను వచ్చాకే అసలైన పనులు మొదలయ్యాయని ఏకంగా 72 శాతం పనులు తాను అధికారంలో ఉన్నప్పుడు ఏసి 2019లో దిగిపోయామని చెప్పారు. ఇపుడు మళ్లీ తమ మీదనే పోలవరం బాధ్యత ఉందని అందుకే మూడేళ్ల కాల పరిమితిలో పూర్తి చేసేలా చూస్తామని చంద్రబాబు చెప్పారు.

# 'నా కుటుంబం కబ్జా చేసినట్లు నిరూపిస్తే'...

మొదటి పేజి తరువాయి

బఫర్ జోన్ లలో ఎవరు నిర్మాణాలు చేసినా.. ఏ మాత్రం ఉపేక్షించేది లేదంటూ హైడ్రా విరుచుకుపడుతుంది.. ఉదయాన్నే బుల్డోజర్లతో అక్కడ వాలిపోతుంది.. మధ్యాహ్నానికి పని పూర్తి చేసేస్తున్న పరిస్థితి! ఈ సమయంలో రేవంత్ సర్కార్ పై పలు వర్గాల నుంచి ప్రశంసల జల్లులు కురుస్తుండగా.. ఇంకొంతమంది మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే స్ట్రాంగ్ గా రియాక్ట్ అయిన రేవంత్ రెడ్డి.. అధర్మంపై ధర్మం గెలవాలంటే యుద్ధం అనివార్యం అన్నట్లుగా వ్యాఖ్యానించారు కూడా! ఈ క్రమంలోనే తాజాగా మరోసారి హైడ్రా వ్యవహారంపై సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సచివాలయంలో మీడియాతో నిర్వహించిన చిట్ చాట్ లో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... ఎఫ్.టీ.ఎల్., బఫర్ జోన్ లలో ఎవరు నిర్మాణాలు చేసినా కూల్చివేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి మరోసారి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా స్పందించిన రేవంత్... హైడ్రా దూకుడు ఆగదన్నట్లుగానే స్పందించారు. ఎఫ్.టీ.ఎల్., బఫర్ జోన్, చెరువులు, నాళాలపై కూల్చివేతలకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్లు



తెలిపారు. హైడ్రా కూల్చివేతలు మొదలుపెట్టిందే కాంగ్రెస్ నేత పల్లంరాజు నుంచని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈ విషయంలో పార్టీలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. కేటీఆర్ తన ఫామ్ హౌస్ కి అనుమతి సర్పంచ్ నుంచి తీసుకున్నట్లు చెబుతున్నారని.. సర్పంచులు ఎలాంటి అధికారిక అనుమతులు ఇవ్వరని రేవంత్ తెలిపారు. అసలు జన్వాడ ఫామ్ హౌస్ లీజుకు తీసుకున్నట్లు ఎన్నికజనాల కోల అఫిడవిట్ లో కేటీఆర్ ఎందుకు ప్రస్థావించలేదని ప్రశ్నించారుకుటుంబం కబ్జా . ప్రజా ప్రయోసమే కూల్చివేతలని పునరుద్ఘాటించారు. ఈ నేపథ్యంలోనే... తన చేసినట్లు కేటీఆర్ చూపిస్తే దగ్గరుండి కూల్చివేయిస్తానని రేవంత్ స్పష్టం చేశారు. 30 ఏళ్ల కిందట కట్టిన అక్రమ నిర్మాణాలైనా సరే హైడ్రా చర్యలు తీసుకుంటుందని.. ఈ విషయంలో హరీష్ రావు సిద్ధమైతే ఆయన నేతృత్వంలోనే చెరువుల ఆక్రమణలపై నిజ నిర్ధారణ కమిటీ వేస్తామని రేవంత్ తెలిపారు.

# జైలుకు వెళ్లిన విషయాన్ని చంద్రబాబు మరిచిపోతారా..

మొదటి పేజి తరువాయి

చంద్రబాబును జైలుకు పంపించిన విషయం తెలిసిందే. చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితంలో జగన్ సీఎంగా ఉన్న సమయంలోనే జైలు ముఖం చూడాల్సి వచ్చింది. తనను జైలుకు పంపించిన వైసీపీ నాయకుల భరతం పట్టాలని ఆరోజే చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. సీఎం చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరులో 700 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సీఎం సొంత జిల్లాలో వైసీపీ కౌన్సిలర్ చేతివాటం, ఉద్యోగాల పేరుతో చీటింగ్, వామ్మో గ్రామ పంచాయతీల్లో నివాసం ఉంటున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సాధారణ సంఘాలు ప్రతి ఏడాది నిధులు విడుదల చేస్తుంటాయి. ఈ నిధులు ఎంత ఖర్చు అయ్యాయి అని ప్రతి సంవత్సరం ఆడిట్ జరుగుతుంది. అయితే గత వైసీపీ సిపి ప్రభుత్వంలో భారీ మొత్తంలో అక్రమాలు జరిగాయని, గ్రామ పంచాయతీలకు కేటాయించిన నిధులు పక్కదారి పట్టాయని ఆరోపణలు ఉన్నాయి.ఈ విషయంపై చిత్తూరు జిల్లాలో ఆడిట్ జరుగుతోంది. చంద్రబాబు నాయుడు సొంత జిల్లా కావడంతో ఆడిట్ పూర్తి స్థాయిలో జరుగుతుంది. అయితే కొందరు. వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు చెప్పినట్లు చేసిన అధికారులు ఇప్పుడు ప్రభుత్వ విచారణ నుండి తప్పించుకోవడానికి ఆడిట్ చేస్తున్న అధికారులకు భారీ మొత్తంలో లంచాలు ఇవ్వడానికి కూడా సిద్ధమయ్యారని ఆరోపణలు వస్తున్నాయి.

### చీప్ లిక్కర్ కు స్పెషల్ బ్యూరో పెట్టిన జగన్, రద్దు చేసిన చంద్రబాబు సర్కార్

మీరు అడిగినంత డబ్బు ఇస్తామని, మా పైన శాఖా పరమైన విచారణ జరగకుండా మమ్మల్ని బయటపడేయాలని కొందరు అధికారులు అడిట్ శాఖ అధికారలతో డీల్ మాట్లాడుతున్నారని వెలుగు చూసింది. జడ్పీ, మండల పరిషత్, నగరపాలక, పురపాలక సంస్థల్లో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు ఆడిట్ చేస్తున్న ఉద్యోగుల మందు ఇలాంటి డిమాండ్లు పెడుతున్నారని తెలిసింది. ఎం బుక్కులు లేకుండానే అనేక పనులు చేశారని, వాటికి ఓచర్లు కూడా లేకుండా డబ్బులు చెల్లించారని ఆడిట్ లో వెలుగు చూసింది. ఇలా భారీ మొత్తంలో నిధులు దుర్వినియోగం చేశారని ఆడిట్ లో ఒక్కసారిగా బయపడుతున్నాయని సమాచారం. ఇలా చిక్కిపోయిన కొందరు ఉద్యోగులు ఇప్పుడు మమ్మల్ని మీరే కాపాడాలని ఆడిట్ శాఖ అధికారులను వేడుకుంటున్నారని తెలిసింది. ఆడిట్ శాఖకు చెందిన అధికారుల ముందు భారీ మొత్తంలో లంచాలు ఇస్తామని ఆ అవినీతి అధికారులు డిమాండ్లు పెట్టారని తెలిసింది. ఇప్పుడు చిత్తూరు జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖల్లో ఇదే హాట్ టాపిక్ అయ్యింది. అయితే అవినీతి అధికారులకు ఆడిట్ శాఖ అధికారులు కొమ్ము కాస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆడిట్ శాఖ ఆర్ డిడి గోవిందప్ప అంటున్నారు. ముఖ్యంగా జడ్పీ, మండల పరిషత్, పురపాలక, నగరపాలక శాఖల్లో భారీ మొత్తంలో గోల్ మాల్ జరిగిందని ఆరోపణలు రావడంతో ఆ విషయంలో క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు కూడా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలి తెలిసింది. మొత్తం మీద చిత్తూరు జిల్లాలో గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవినీతి భాగోతం మరోసారి తెరమీదకు వచ్చింది.

## ఏ పత్రిక చూసినా మళ్లీ ఆ వార్తలే..

మొదటి పేజి తరువాయి



పాలన గాడి తప్పడం, పారిశుద్ధ్యం పడకేయడంతో పల్లె, పట్టణం తేడా లేకుండా ప్రజలు రోగాల బారిన పడుతున్నరని తెలిపారు. ప్రతి రెండు ఇండ్లలో ఒకరు వైరల్ ఫీవర్‌తో వణికిపోతున్నారని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు లేక, డెంగీ కిట్స్ లేక రోగులు ప్రైవేటుకు వెళ్లి అప్పుల పాలవుతున్నారన్నారు. ఇదంతా చూసీ చూడనట్లు ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ వ్యవహరిస్తుండటం శోచనీయమన్నారు. తప్పుడు లెక్కలు విడుదల చేస్తూ, విష జ్వరాల కేసులను తక్కువ చేసి చూపడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. విషజ్వరాల కారణంగా ఏ ఒక్కరు ప్రాణం కోల్పోకుండా చూడాలని కోరారు. విషజ్వరాలు విజృంభించిన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. పల్లె, పట్టణాల్లో పారిశుద్ధ్యం మెరుగు పరచాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు, డెంగీ కిట్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని గురువారం ఎక్స్ వేదికగా ప్రభుత్వానికి కీలక సూచనలు చేశారు.

## జంపింగుల ఎఫెక్ట్ : జగన్ బ్రిటన్ పర్యటన రద్దు..!

బ్రిటన్ పర్యటన పెట్టుకున్న విషయం తెలిసిందే. అయితే.. తాజాగా ఈ పర్యటనను రద్దు చేసుకునే దిశగా ఆయన ఆలోచన చేస్తున్నారు. అనూహ్యంగా బుధవారం ఒక్కరోజే.. ఉరుములు లేని పిడుగులు పడినట్టుగా పార్టీ పరిస్థితి మారిపోయింది. నిన్న గాక మొన్న తనతో కలిసి నెల్లూరు జైలుకు వచ్చి.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించిన.. పోతుల సునీత వంటి నమ్మకస్తురాలైన నాయకురాలు హ్యాండిచ్చారు. ఇక, ఎంతో నెత్తిన పెట్టుకుని.. అన్ని పదవులకు ఎంపిక చేసిన మోపిదేవి వెంకటరమణ కూడా .. జంప్ అయిపోతున్నారు. ఇక, రేపో మాపో.. మరింత మంది రెడీగా ఉన్నారని సంకేతాలు వస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఇప్పుడు బ్రిటన్ కు వెళ్తే.. పార్టీపై మరింత ప్రభావం పడే అవకాశం ఉంటుందని జగన్ తలపోస్తున్నారని తెలిసింది. నిజానికి వచ్చే నెలలో 20 రోజుల పాటు ఆయన బ్రిటన్‌లో ఉండేందుకు రెడీ అయ్యారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. సిబీఐ కోర్టు నుంచి అనుమతి కూడా తెచ్చుకున్నారు. కుమార్తెలతో కలిసి.. అక్కడ కొన్ని రోజులు ప్రశాంతంగా ఉండాలని నిర్ణయించుకున్న తర్వాత.. అనూహ్యంగా చోటు చేసుకున్న పరిణామాలతో జగన్ ఒక్కసారిగా ఆలోచనలో కూరుకుపోయారు. అయితే.. జగన్‌కు ఇలాంటి పరిస్థితులు కొత్తకావు. గతంలోనూ అనేక మంది నాయకులు వచ్చారు వెళ్లారు. కానీ, అప్పుడు పార్టీ బలంగా ఉంది. కానీ,ఇప్పుడు ప్రజల్లోనే పార్టీ బలంగా లేదు. పైగా.. ప్రత్యర్థి పార్టీలు చేస్తున్న ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టలేని పరిస్థితి ఏర్పడింది.ఈ నేపథ్యంలో జగన్ ఇప్పుడు స్థానికంగా ఉండాల్సి ఉంది. అందుకే ఆయన బ్రిటన్ పర్యటనను రద్దు చేసుకునే దిశగా ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. ఏం జరిగినా ఎదిరించాలంటే.. ఆయన ఇక్కడే ఉండడం మంచిదని కొందరు సీనియర్లు కూడా భావిస్తున్నారు. అవసరమైతే.. కొందరిని బుజ్జగించాలని కూడా భావిస్తున్నారు. నిజానికి ఇది జగన్ మనస్తత్వానికి వ్యతిరేకమే అయినా.. ఇప్పుడు తప్పని పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. సో.. మొత్తానికి పార్టీలో ఏర్పడిన కల్లోలం కారణంగా జగన్ విదేశీ పర్యటన రద్దయ్యే అవకాశం మెండుగా కనిపిస్తోంది.

## హైడ్రా ప్రతిపక్షాలపై ప్రతీకారం కోసమా.?హైకోర్ట్ కీలక వ్యాఖ్యలు.!

హైదరాబాద్ : హైడ్రా అనేది ప్రతిపక్ష నాయకుల ఆస్తులను టార్గెట్ చేయడానికే పెట్టినట్లు ఉందని హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన జీహెచ్ఎంసీ అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని హైకోర్టు ప్రశ్నించింది. ముందుగా తప్పుచేసిన ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. 10-20 ఏళ్ల క్రితం నిర్మాణాలను ఇప్పుడు ఎందుకు ముట్టుకుంటున్నారని హైడ్రా తరుపున హాజరైన ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిని కూడా హైకోర్టు ప్రశ్నించింది.

కూల్చివేతలపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు..


కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన హైడ్రా చేపడుతున్న కూల్చివేతలపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. దుర్గంచెరువు ఎఫ్‌టీఎల్‌లో పరిధిలో ఉన్న కావూరి హిల్స్ కాలనీలో ఉన్న కొన్ని నిర్మాణాలకు హైడ్రా ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ విజయసేన్ రెడ్డి.. కేవలం కొన్ని నిర్మాణాలకు మాత్రమే నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. అదే ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఇనార్బిట్ మాల్, రహేజా టవర్స్‌కి నోటీసులు ఎందుకు ఇవ్వలేదు అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

లక్ష అనధికార నిర్మాణాలు :- హైదరాబాద్ మహా నగరంలో లక్ష అనధికార నిర్మాణాలు ఉన్నాయని, వారందరికి నోటీసులు ఎందుకు జారీ చేయలేదని కోర్ట్ సూటిగా ప్రశ్నించింది. అసలు ఏ ప్రాతిపదికన నోటీసులు ఇస్తున్నారని హైకోర్టు అడిగింది. కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన నిర్మాణాలను మాత్రమే ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారు అని హైడ్రా అధి కారులను న్యాయమూర్తి ప్రశ్నించారు. ఇక గురువారం ఉదయం దుర్గం చెరువు ప్రాంతంలోని సుమారు 104అక్రమ నిర్మాణాలకు హైడ్రా నోటీసులు జారీ చేసింది.

జీహెచ్ఎంసీ అధికారులపై ఎందుకు చర్యలు లేవు..

దుర్గంచెరువు ఆక్రమణలపై రెవెన్యూ అధికారుల ఫోకస్ పెట్టారు. చెరువు చుట్టూ పలువురు ప్రముఖుల నివాసాల గుర్తింపు. ఎఫ్‌టీఎల్ జోన్‌దుర్గంచెరువును ఆనుకుని ఖరీదైన భవనాల నిర్మాణించారని గుర్తించారు. లో నిర్మాణాలు ఉన్నట్టు గుర్తించిన రెవెన్యూ అధికారులు. 204మందికి నోటీసులు పంపిన శేరిలింగంపల్లి తహశీల్దార్.30 రోజుల్లోగా స్వచ్ఛందంగా కూల్చివేయాలని నోటీసులలో పేర్కొన్న అధికారులు. ఎఫ్‌టీఎల్ జోన్‌లోనే అద్దెకు ఉంటున్న సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి. ఆయన ఉంటున్న అద్దె ఇంటికి కూడా నోటీసులు జారీ చేసిన అధికారులు. అంతే కాకుండా నెక్లార్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, కావూరి హిల్స్, అమర్ కోఆపరేటివ్ సొసైటీలోని నివాసాలకు కూడా శేరిలింగంపల్లి తహశీల్దార్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.!

## నందమూరి హరికృష్ణ కు ఘనంగా నివాళులు అర్పించిన బోండా ఉమా



విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కీర్తి శేషులు నందమూరి హరికృష్ణ వర్ధంతకి బోండా ఉమామహేశ్వర రావు, పాల్గొని హరికృష్ణ, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగినది. నందమూరి హరికృష్ణ, తెలుగు చలనచిత్ర రంగం మరియు రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేసిన ఒక ప్రముఖ వ్యక్తి, నటరత్న నందమూరి తారక రామారావు, కుమారుడుగా పుట్టి, తండ్రి వెలుగులోనే తన సినీ జీవితాన్ని ప్రారంభించి,తండ్రి నటించిన శ్రీకృష్ణావతారం చిత్రంలో బాలకృష్ణుడి పాత్రను పోషించి చిన్న వయసులోనే ప్రేక్షకుల మనసు దోచుకుని అనేక చిత్రాల్లో నటించి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు అని. తండ్రి స్థాపించిన తెలుగుదేశం పార్టీలో క్రియాశీలంగా పాల్గొని పార్టీ అభివృద్ధికి కృషి చేసి,రాజకీయ నాయకుడిగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుడిగా మరియు రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు,హరికృష్ణ తన సరళత, మంచి స్వభావం కారణంగా అందరికీ ప్రియమైన వ్యక్తి గా అనేక సాహస కార్యక్రమాలలో పాల్గొని తన ధైర్యాన్ని ప్రదర్శించారు అని. 2018 ఆగస్టు 29న ఒక రోడ్డు ప్రమాదంలో ఆయన మరణించారు ఆయన మరణం తెలుగు చలనచిత్ర రంగం మరియు రాజకీయ రంగానికి తీరని లోటు అని,నందమూరి హరికృష్ణ, జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి అని,ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిద్దాం అని బోండా ఉమ, తెలియజేసారు. కార్పొరేటర్ చెన్నగిరి రామ్మోహన్,ఘంటా కృష్ణమోహన్,కంచి ధనశేకర్,మరక శ్రీనివాస్,పైడి శ్రీను,బంగారు నాయుడు,చలమలశెట్టి శ్రీనివాస్, మల్లేశ్వరరావు,పిరియ సోమేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## కావలి నియోజకవర్గానికి ఎయిర్ పోర్టు మణిహారం కానుంది

### దగదర్తి మండల కార్యకర్తల సమావేశంలో వెల్లడించిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



కావలి, (శుభోదయంన్యూస్) : కావలినియోజకవర్గానికి దామవరంఎయిర్ పోర్టు మణిహారం కానుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డితెలిపారు.. గురువారం దగదర్తి మండలనాయకులు, కార్యకర్తలతో స్థానికఎంపిడివో కార్యాలయఆవరణలో ఆత్మీయ సమావేశంనిర్వహించారు.. ముందుగా సున్నపుబట్టినుండి దగదర్తివరకు భారీబైక్ ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకుఅతీతంగా అభివృద్ధికార్యక్రమాలుచేపట్టడం జరుగుతుందని, బీజేపీ, జనసేన నాయకులను కలుపుకొని గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు.. వ్యాపారాలు పక్కన బెట్టి సేవ చేయడానికి, కీర్తిని పొందడానికి రాజకీయాల్లోకి రావడం జరిగిందని తెలిపారు.. ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో కసిగా పనిచేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారని, మీకు అండగా, తోడుగా ఉంటానని తెలిపారు.. నాకు ఓట్లేసిన ప్రజల కోసం దేనికైనా సిద్ధమని తెలిపారు. మండలం లోని ప్రతిచెరువుకు నీరందిస్తానని, మండలాన్ని సస్య శ్యామలం చేస్తామని



తెలిపారు.. మండలంలోని అన్ని భూసమస్యలను త్వరలోనే పరిష్కరింపచేస్తానని తెలిపారు.. దగదర్తి – బుచ్చి రోడ్డుకు త్వరలో శంకుస్థాపన చేస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి ఇబ్రీన్, శ్రీహరి నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు..

## మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

### వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించండి

### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



కావలి, (శుభోదయంన్యూస్) : వాతావరణంపూర్తిగా కలుషితంగా మారుతున్న ప్రస్తుతతరుణంలో ప్రతిఒక్కరూ మొక్కలునాటి పర్యావారణాన్ని కాపాడాలని కావలిఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.. గురువారం కావలి రూరల్ మండలం రుద్రకోటలోని ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిజన్ అందించే రాగి, వేప, మారేడు, నేరేడు వంటి చెట్లను నాటాలని కోరారు.. కావలి నియోజకవర్గ ప్రజలు నాకు ఇచ్చిన మెజారిటీకి సరిపడా మొక్కలను రానున్న వర్షాకాలంలో నాటుతానని, మంచి ఆక్సిజన్ అందించే 30,948 మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు.. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, లైసెన్స్, ఇన్సూరెన్స్, సరైన పత్రాలు లేకుండా వాహనాలు ఎట్టి పరిస్థితుల్లో నడపవద్దని అన్నారు.. అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు సరైన పత్రాలు ఉంటేనే మనకు, ఇతరులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కావలి ఆర్టీవో సుధాకర్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆర్. సుందర రావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, లక్ష్మీ భాయి, సిబ్బంది, స్థానిక రుద్రకోట నేతలు పాల్గొన్నారు..

## శ్రీ సరస్వతి విద్యా మందిరంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



తనకల్లు (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం కొక్కంటి క్రాస్ లోని శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో గురువారం తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పిల్లలు తెలుగు మాత వేషధారణలో మరియు మన తెలుగు కవుల వేషధారణలో వచ్చారు. పాఠశాల కరస్పాండెంట్ నరేష్ మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవాన్ని గిడుగు వెంకట రామమూర్తి జన్మదిన



సందర్భంగా జరుపుకుంటామని, తెలుగు భాష వైభవం ,తెలుగు భాష గొప్పతనం, తెలుగు భాషకు ఎందరో కవులు మహానుభావులు తెలుగు భాష ఔన్నత్యం కొరకు ఎంతో కృషి చేశారని, శ్రీకృష్ణదేవరాయలు తెలుగు భాషను ఎంత అభివృద్ధి చేసి తన పరిపాలనలో అష్టదిగ్గజ కవులను ప్రోత్సహించి దేశభాషలందు తెలుగు లెస్స అని ప్రపంచానికి చాటి చెప్పినటువంటి వ్యక్తి అని అన్నారు. పాఠశాల చైర్మన్ సనత్ కుమార్ మాట్లాడుతూ తెలుగు భాష ఎంతో గొప్పదని, తెలుగు భాషను మరచిపోకుండా మనం ఉండాలని, ఆయన అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సిద్ధారెడ్డి మరియు కరస్పాండెంట్ పీజీ నరేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ శారద హైస్కూల్లో ఘనంగా తెలుగు భాష దినోత్సవ వేడుకలు



తనకల్లు, (శుభోదయం న్యూస్): మొలకలచెరువులోని శ్రీ శారద విద్యా మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో గురువారం తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సనత్ కుమార్ అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తెలుగు భాష చాలా గొప్పదని, నేటితరం తెలుగు భాషను మర్చిపోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. తెలుగు భాషను మర్చిపోకుండా ప్రతి ఒక్కరు తెలుగు ప్రాముఖ్యతను తెలుసుకొని వెలగాలని ఆయన అన్నారు. గిడుగు వెంకట రామమూర్తి జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకుంటామని ఆయన అన్నారు. విద్యార్థులు వేసిన తెలుగు కవులు మరియు భారతమాత వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ శ్రీవాణి , ప్రిన్సిపాల్ పాలెం సిద్ధారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ మరియు తెలుగు ఉపాధ్యాయులు నరసింహులు, భాస్కర్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక పెన్షన్లు 31వ తేదీనే పంపిణీ



తనకల్లు, (శుభోదయం న్యూస్): ప్రభుత్వం ఇచ్చే సామాజిక పెన్షన్లు సెప్టెంబర్ 1వ తేదీన కాకుండా ఆగస్టు 31వ తేదీనే పంపిణీ చేస్తున్నట్లు మండల ఎంపీడీవో వెంకటరమణ ప్రకటనలో తెలిపారు. 1వ తేదీన ఆదివారం రావడంతో ముందు రోజు శనివారం అనగా 31వ తేదీ పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన అన్నారు. ఏదైనా సమస్యతో 31 వ తేదీన పెన్షన్ తీసుకోని వారు రెండవ తేదీ తీసుకోవచ్చని ఆయన అన్నారు.

### ఆక్స్ ఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

తనకల్లు, (శుభోదయం న్యూస్): మొలకలచెరువులోని ఆక్స్ ఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్లో గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా పాఠశాల ప్రిన్సిపాల్ సిద్ధారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ క్రీడ దినోత్సవం వేడుకలు పాఠశాల చైర్మన్ సనత్ కుమార్ మాట్లాడుతూ. ఆగస్టు 29 హాకీ క్రీడా కారుడు ధ్యాన్ చంద్ జయంతి నాడు "జాతీయ క్రీడాదినోత్సవం " ను జరుపుకుంటామని ,ఒలింపిక్స్ చరిత్రలోనే మనకు అత్యధికంగా..ఎనిమిది బంగారు పతకాలు అందించిన ఒకే ఒక్క క్రీడ హాకీ. ఒకే ఒక్క క్రీడ హాకీ..అందులో మూడు బంగారు పతకాలు సాధించిన రికార్డు.. మణికట్టు మాంత్రికుడు ధ్యాన్ చంద్ కు మాత్రమే ఉంది. 1928 ఆమ్ స్టర్ డామ్ ఒలింపిక్స్, 1932 లాస్ ఏంజెలిస్, 1936 బెర్లిన్ ఒలింపిక్స్ లో భారత్ వరుసగా మూడు బంగారు పతకాలు గెలుచుకోడంలో ధ్యాన్ చంద్ ప్రధానపాత్ర పోషించారు. బెర్లిన్ ఒలింపిక్స్ లో ధ్యాన్ చంద్ ఆటతీరు, స్టిక్ వర్క్, మణికట్టు మాయాజాలాన్ని చూసి..అలనాటి నాజీ నియంత హిట్లర్ సైతం మంత్రముగ్ధుడై పోయాడు. అప్పటికే భారత్ లోని బ్రిటీష్ ఆర్మీలో సిపాయి హోదాలో ఉన్న ధ్యాన్ చంద్ కు మేజర్ హోదా ఇస్తానంటూ ఆశ పెట్టాడు, జర్మన్ సైన్యంలో చేరాలంటూ ప్రలోభ పెట్టాడు. అయితే ధ్యాన్ చంద్ మాత్రం..జర్మన్ సైన్యంలో మేజర్ హోదా కంటే..భారత సైన్యంలో సిపాయిగా ఉండటమే తనకు గౌరవమని సమాధానం చెప్పి..తన దేశభక్తిని చాటుకొన్నారు.వ్యాయామ ఉపాధ్యాయుడు కే .నజీర్ మాట్లాడుతూఆగస్టు 29...జాతీయ క్రీడాదినోత్సవమని...భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ ను గౌరవిస్తూ..ఆ మహనీయుడి జయంతి రోజునే స్పోర్ట్స్ డే వేడుకలు జరుపుకొంటామని.. నేటిమన నవయుతరంలో ఎంతమందికి తెలుసు.మన వాతావరణానికి ఏమాత్రం సరిపడని వలెంటైన్స్ డే వంటి వాటికి మీడియా, స్పాన్సర్లు ఇస్తున్న ప్రాధాన్యం...జాతీయ క్రీడాదినోత్సవానికి ఏమాత్రం ఇవ్వడంలేదు. తన దేశగౌరవమే తన గౌరవమన్న స్పృహ రానురాను మనలో తగ్గిపోతోంది.బ్రిటీష్ సిపాయిల ద్వారా... మనదేశంలోకి వచ్చిన హాకీ క్రీడకే .. ధ్యాన్ చంద్ మరో పేరుగా నిలిచాడు. ప్రపంచ వ్యాప్తంగా...భారత్ కు, సాంప్రదాయ భారతహాకీకి గుర్తింపు తీసుకువచ్చాడు. భారత హాకీకి ఖ్యాతి తీసుకురావడమేకాదు..జాతీయ క్రీడారంగానికే స్ఫూర్తిగా నిలిచిన ధ్యాన్ చంద్..జన్మించిన రోజు.. ఆగస్టు 29న జాతీయ క్రీడాదినోత్సవం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇదేరోజున దేశఅత్యున్నత క్రీడాపురస్కారాలు .. రాజీవ్ ఖేల్ రత్న, అర్జున, ధ్యాన్ చంద్ అవార్డులు ప్రదానం చేయడాన్ని ఓ ఆనవాయితీగా ఏర్పాటు చేసిందనీ ఆయన అన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ శ్రీ వాణీ , విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని దానల్లో కన్నా రక్తదానం మిన్నా

### తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



వై పాలెం, (శుభోదయం న్యూస్) : అన్ని దానాల్లో కన్నా రక్తదానం మిన్నా అని ముస్లీ యూత్ సోసైటి ఆదిశగా తమ కార్యాకలపాలు సాగించడం అభినందించ దగ్గవిషయమని యర్రగొండపాలెం తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కొనియాడారు.ముస్లీయూత్ సోసైటి అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకు రక్తదానం శిబిరాన్ని నిర్వహించారు. ముస్లీం యూత్ సోసైటి ఆధ్వర్యంలో




యర్రగొండపాలెం పట్టణం లోని 100 పడకల ప్రభుత్వ వైద్యశాలలో జరిగిన ఈ శిబిరంలో నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్యఅతిధిగా పాల్గొని శిభిరాన్ని ప్రారంభించారు ..... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యర్రగొండపాలెం ప్రాంతంలో రక్తదానంతో తమ సేవానిరతి చాటుతున్నా ముస్లీం యూత్ సోసైటి స్పూర్తి చాలా గొప్పదని తెలిపారు....సోసైటి అధ్యక్షులు ఇస్మాయిల్ మాట్లాడుతూ మా సంస్థపిలుపుతో స్పందించి కదలి వచ్చిన యువతకు అభినందనలు తెలిపారు ......ఇదే ఒరవడిని భవిష్యత్‌లోనూ కొనసాగిస్తామని, రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాలను కాపాడిన వారం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యాధిత్య , డా . శ్రీనివాసులు , తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు వేగినాటి శ్రీనివాస్ , షేక్ మస్తాన్ వలి , ముత్తూలూరి మల్లిఖార్జున చారి , కంచర్ల సత్యానారయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.బి.కెల్లో ఉండాల్సిన పనిముట్లు ఎక్కడ..? ఆర్.బి.కె లకు కేటాయించిన పనిముట్లు ప్రైవేట్ వ్యక్తులకు సొంతమా....?





ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):ఆర్ బి కే ల ద్వారా రైతులకు తక్కువ ధరలకు వ్యవసాయ పనిముట్లు కిరాయికి లభించేలా గత ప్రభుత్వం ప్రతి ఆర్ బి కే కి వ్యవసాయ పనిముట్లను కేటాయించడం జరిగింది. ఒక గ్రామంలో కొందరు రైతులు ఒక యూనిట్ గా ఏర్పడి ప్రభుత్వానికి కొంత నగదు చెల్లిస్తే మిగతా నగదు ప్రభుత్వం చెల్లించి సబ్సిడీతో వ్యవసాయ పనిముట్ల ను కేటాయించడం ( ట్రాక్టర్లు వగైరా)జరిగింది. ఆర్.బి.కెల్లో కంటికి కూడా కనిపించని వ్యవసాయ పనిముట్లుప్రభుత్వం ఆర్బికేలకు కేటాయించిన పనిముట్లు మండలంలో ఎక్కడ కనిపించకపోవడం కొసమెరుపు. కొందరు వ్యక్తులు పూర్తిగా వాటిని స్వాధీనం పరుచుకొని వినియోగించుకుంటున్నట్లు మండల ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. సంబంధిత అధికారులు సమస్యపై దృష్టి పెట్టి వ్యవసాయ పనిముట్లు రైతులకు అందుబాటులో ఉండేలా చేయాలని రైతులు వ్యవసాయ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రకాశం జిల్లాఎస్పీ దామోదర్ ని కలిసిన ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):.ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి ఎస్పీ దామోదర్ ని మర్యాదపూర్వకంగా వారి ఆఫీసులో కలిసి పుష్ప గుచ్చం అందచేశారు. ఈ కార్యక్రమంలో బాబురావు, జిల్లా యూత్ జాయింట్ సెక్రెటరీ ముల్లంగి రవీంద్రారెడ్డి, మరియు వైసీపీ నాయకులు ఇటీవల ప్రకాశం జిల్లా ఎస్పీ గా బాధ్యతలు తీసుకున్న ఎస్పీ దామోదర్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## ముందస్తు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం 31న



, టంగుటూరు: (శుభోదయం న్యూస్) : సెప్టెంబర్ ఒకటో తేదీ ఆదివారం సెలవు కావడంతో ఒక్కరోజు ముందుగా అనగా ఈనెల 31 శనివారం రోజు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సంబంధిత పౌర సమాచార శాఖ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదిలా ఉండగా ఆగస్టు 31న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు తీసుకోని వారికి సెప్టెంబర్ 2 వ తేదీ సోమవారం నుండి చెల్లించేందుకు ఏర్పాట్లు చేసినట్టు వారు తెలిపారు.

# తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి

అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల వీరభద్రరావు

రాజమహేంద్రి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ టీ.కే.విశ్వేశ్వరరెడ్డి



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్): తెలుగు భాషను విస్మరించడం తగదని తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడుకోవాలని రాజమహేంద్రి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ టీ.కే.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా అభ్యుదయ రచయితల సంఘం (అరసం) మరియు రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం స్థానిక రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాలలో టీ.కే.విశ్వేశ్వరరెడ్డి అధ్యక్షతన వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి, తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి తెలుగు భాషను వాడుక భాషగా ప్రజల జీవభాషగా ముందుకు తీసుకువెళ్లారని అన్నారు. అందుకే రామమూర్తి జయంతి రోజును తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. మాతృభాష తెలుగు భాషను విస్మరించడం అంటే కన్నతల్లిని




కించపరచడమేనని, తెలుగు భాష చాలా గొప్పదని, తెలుగు పదాలు మాతృమూర్తి పాల వంటివని టీ.కే. అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని రాజమహేంద్రవరం కేంద్రంగా పునరుద్ధరించాలని అవసరమైతే దీనికోసం ఉద్యమం కూడా సాగిస్తామని టీకే విశ్వేశ్వర రెడ్డి అన్నారు. తూ.గో.జిల్లా అభ్యుదయ రచయితల సంఘం (అరసం) అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల వీరభద్రరావు మాట్లాడుతూ ప్రస్తుతం తెలుగు భాష మసకబారుతున్నదని, తెలుగు భాషను పరిరక్షించుకోవలసిన అవసరం ఆసన్నమైందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న గ్రంథాలయాలను బలోపేతం చేయాలని, రాష్ట్రంలో 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించిన అన్ని జిల్లాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, ఉమ్మడి తూ.గో.జిల్లా విభజింపబడిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో, తూ.గో.జిల్లా కేంద్రం రాజమహేంద్రవరంలో జిల్లా గ్రంథాలయ సంస్థలు ఏర్పాటు చేయాలని పడాల వీరభద్రరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి. సత్య సౌందర్య, రచయితలు నన్నయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. ఆర్.ఎస్.వరహాల దొర, గంది స్వామి ప్రసాద్, ఎస్.ఆర్.పృథ్వి, డా. పి.వి.బి.సంజీవరావు, డా.బిహెచ్.వి.రమాదేవి, మల్లెమొగ్గల గోపాలరావు, లోలభట్టు శ్రీనివాసరాజు, గొట్టిముక్కల అనంతరావు, ధర్నాలకోట వెంకటేశ్వరరావు, ఏ. రామకృష్ణ, ముండూరి మల్లికార్జునరావు,అంబడిపూడి కృష్ణ దత్తాత్రేయ శర్మ, రాజమహేంద్రి కళాశాల తెలుగు ఉపాధ్యాయులు ఏ.ఎల్.సావిత్రి, కే.లక్ష్మి, విభూతి బ్రదర్స్ కళాకారిణి వీర్నాల సుబ్బలక్ష్మిలను శాలువ కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. తొలుత రాజమహేంద్రి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అరసం జిల్లా కార్యవర్గ సభ్యురాలు తేతలి సత్య సౌందర్య జ్యోతి ప్రజ్వలన చేయగా...కళాశాల విద్యార్థినులు ప్రార్థనా గీతం ఆలపించారు. జనవిజ్ఞాన వేదిక తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు ముండూరి మల్లికార్జునరావు మాతృభాష తెలుగులోనే మాట్లాడాలని, తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటాలని ప్రమాణం చేయించారు. విభూతి బ్రదర్స్ జానపద కళాకారులచే విభూతి శ్రీనివాసరాజు బృందం మాతృభాష, తెలుగు తల్లి, గిడుగు రామ్మూర్తిపై పాడిన పాటలు సభను ఆకట్టుకున్నాయి. చివరగా పడాల వీరభద్రరావు వందన సమర్పణ చేశారు.

## రాజమండ్రికి ఉమెన్ క్రికెట్ అకాడమి


జాతీయ స్పోర్ట్స్ డే వేడుకల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):రాజమహేంద్రవరంలో ఉమెన్ క్రికెట్ అకాడమీ ఏర్పాటు కానుందని, ఆ మేరకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఎస్ కె వి టి కళాశాల ఆవరణలో జరిగిన జాతీయ స్పోర్ట్స్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులతో కలిసి భారత హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఒలింపిక్స్ క్రీడల్లో మన దేశానికి మూడు బంగారు పతకాలు అందించిన గొప్ప క్రీడాకారుడు ఆయన అని గుర్తు చేశారు. హాకీ క్రీడ ద్వారా ఇండియా పేరుప్రతిష్టల్ని అంతర్జాతీయంగా చాటిచెప్పారని కొనియాడారు. 1928,1932, 1936 ధ్యాన్ చంద్ సారథ్యంలో ఇండియా హాకీ జట్టు ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్స్ దక్కించుకుందన్నారు. హాకీ క్రీడతో పాటు ఆర్మీ అధికారిగా ఆయన దేశానికి చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం పలు అవార్డులతో సత్కరించిందన్నారు. ప్రజల రోజువారీ జీవితంలో ఆటలను భాగం చేయాలనే ఉద్దేశంతోనే స్పోర్ట్స్ డే రోజున ప్రభుత్వాలు క్రీడలకు సంబంధించిన పలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుంటాయన్నారు. శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు చాలా ముఖ్యమన్నారు. క్రీడాకారులను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుని దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పిలుపునిచ్చారు. టీడీపీ హయాంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందని... అయితే అటు తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ఆడుదాం ఆంధ్రా పేరుతో దోచుకుందన్నారు. అసలు ఆడుదాం ఆంధ్ర ఎందుకు పెట్టారో ఇప్పటికీ ఎవరికి అర్థం కాని ప్రశ్నగానే మిగిలిందన్నారు. ఎన్నికల హామీగా తాము ఇచ్చిన హామీ రాజమండ్రిని స్పోర్ట్స్ హబ్‌గా మారుస్తాన్నారు. మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మించి తీరుతామన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

-రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ & పీ.జీ. కళాశాలలలో ఘనంగా జరిగిన జాతీయ క్రీడా దినోత్సవం




రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):గురువారం నాడు స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న రాజమహేంద్రి మహిళా జూనియర్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జాతీయ క్రీడ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రి మహిళా కళాశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ సీఈసీ ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని కుమారి పొక్కునూరి లక్ష్మీ వల్లి సాయి సంజనను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మరియు ప్రిన్సిపాల్ శ్రీమతి తేతలి సత్య సౌందర్యలు శాలువా కప్పి మెమెంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటేరియన్ కరస్పాండెంట్ డాక్టర్ పీకే విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ మన భారతదేశం ప్రపంచంలోనే అతి ఎక్కువగా జనాభా ఉన్న దేశం అయినా సరే ఇటీవల పారిస్ లో జరిగిన ఒలింపిక్స్ లో బంగారు పతకం సాధించకపోవడం మన దురదృష్టం అని రాజమండ్రి చుట్టుపక్కల ఏడు లక్షల మంది జనాభా ఉన్న వారికి ఆడుకోవడానికి సరైన క్రీడా మైదానాలు లేవు అని నేటి రోజులలో గవర్నమెంట్ స్కూలులో పనిచేస్తున్న పి ఈ టి లు పిల్లలకు ఆటలు నేర్పడం కాకుండా వారిని లైనులలో పంపే ఒక వాచ్మెన్ లా పనిచేస్తున్నారు అని తూర్పుగోదావరి జిల్లాలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఉన్నా సరే దానిలో ఇద్దరు కోచ్ లు మాత్రమే ఉండడం దురదృష్టకరమని ప్రతి గవర్నమెంటు మరియు ప్రైవేటు స్కూలుల లో ఉన్న విద్యార్థులకు నెలకు ఏదో ఒక క్రీడా పోటీలు నిర్వహిస్తే తన వంతు సహాయంగా వారికి ప్రయోజనాలు ఇతర సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నాను అని విశ్వేశ్వర రెడ్డి తెలిపారు.సంజన జిల్లా స్థాయి బ్యాట్మెంటన్ పోటీలలో పాల్గొని మంచి ప్రతిభను కనపరుస్తుందని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి తేతలి సత్య సౌందర్య అన్నారు.రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ పరచాలని ఆకాంక్షించారు.బ్యాట్మెంటన్ క్రీడాకారిణి సంజన మాట్లాడుతూ మా రాజమహేంద్రి మహిళా కళాశాలలో చదువుతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వడం చాలా ఆనందకరం అని తను ఎంచుకున్న బ్యాట్మెంటన్ క్రీడలో ఇంకా మంచి ప్రతిభ కనబరిచి ముందడుగు వేసి తన కళాశాలకు మరియు రాజమహేంద్రవరం నగరానికి మంచి పేరు తీసుకుని వస్తాను అని తెలియజేసింది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు ఎన్.ఎస్.ఎస్. పి.ఓ.లు ఎం.కే.ఎస్. ప్రసాద్ దంటు వీర వెంకట్రావు ఎన్.ఎస్.ఎస్. క్లర్క్ కే. సుధారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాన్యులకు అందుబాటులో పల్స్ హాస్పిటల్

-గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులకు ఒకే చోట వైద్య సేవలు

-పల్స్ హాస్పిటల్ ప్రారంభించిన డాక్టర్ కందుల సాయి




రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) :పేద, మధ్యతరగతి, సామాన్యులకు అందుబాటులో పల్స్ హాస్పిటల్ ప్రారంభించినట్లు ప్రముఖ వైద్యులు డాక్టర్ కందుల సాయి, డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం రాజమండ్రి తిలక్ రోడ్ లోని పల్స్ హాస్పిటల్ హార్ట్ ఇన్స్టిట్యూట్ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కందుల సాయి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్లు మాట్లాడుతూ రాజమండ్రి రూరల్ దివాన్ చెరువులో ఉన్న విజయభారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ హాస్పిటల్కు అనుబంధంగా పల్స్ హాస్పిటల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుండె ఊపిరితిత్తుల వ్యాధులకు సంబంధించిన హాస్పిటల్ నగరంలో అందుబాటులో ఉండాలని సదుద్దేశంతో తిలక్ రోడ్డులో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పల్స్ హాస్పిటల్లో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ వంశీకృష్ణరాజు, ప్రముఖ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు లక్ష్మణ్, డాక్టర్ అన్విష్, డాక్టర్ హితేష్ చరణ్ హాస్పిటల్ లో వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. అత్యాధునికమైన పరికరాలతో వైద్య సేవలు పేద, మధ్యతరగతి, సామాన్యులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యువ డాక్టర్లు హైదరాబాద్ రాజమండ్రి వంటి నగరాలలో ప్రముఖ హాస్పిటల్ లో వైద్య సేవలు అందించిన అనుభవం ఉందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునిక సౌకర్యాలతో హాస్పిటల్ ఏర్పాటు చేశారని అన్నారు. వైద్యం కోసం హైదరాబాద్, వైజాగ్ వంటి నగరాలకు వెళ్లకుండా రాజమండ్రి లోనే ఆధునిక వైద్య సేవలు పొందవచ్చునని అన్నారు. తూర్పు పశ్చిమగోదావరి జిల్లా ప్రజలకు ఈ హాస్పిటల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. తక్కువ ధరలకే ఆధునిక టెక్నాలజీతో వైద్య సేవలు అందిస్తున్నారని వీటిని రాజమండ్రి తో పాటు పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

## నేడు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రారంభం


వర్చ్యువల్ విధానంలో ప్రారంభించనున్న మోడీ, చంద్రబాబు

నెరవేరనున్న మత్స్యకారుల కల - వెల్లడించిన కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



బోగోలు మండలం, (శుభోదయం న్యూస్ ): జువ్వలదిన్నెలో నిర్మించిన ఫిషింగ్ హార్బర్ శుక్రవారం ప్రారంభం కానుందని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు.. వర్చ్యువల్ విధానంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హార్బర్ ను ప్రారంభిస్తున్నారని తెలిపారు.. కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా హార్బర్ ప్రారంభం కావడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేరుగా ప్రారంభిచాల్సి ఉందని కానీ, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా హార్బర్ నిర్మించడంతో ప్రధాని మోడీ వర్చువల్ గా ప్రారంభించడం జరుగుతుందన్నారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు ని బుధవారం కలిసి హార్బర్ కు రావలసినదిగా ఆహ్వానించడం జరిగిందని, త్వరలో హార్బర్ కి వచ్చి పరిశీలిస్తామని చంద్రబాబు చెప్పడం జరిగిందని తెలిపారు.. శాస్త్రీయ సాంకేతికతతో హార్బర్ నిర్మాణం జరిగిందని తెలిపారు.. ఎన్నో ఏళ్ల మత్స్యకారుల కల నెరవేరనుందని, హార్బర్ వల్ల మత్సకారుల జీవితాల్లో వెలుగులు వస్తాయని తెలిపారు.. 2018లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉన్న సమయంలో శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.. కావలి అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తానని తెలిపారు..

## సింగల్ విండో విధానం ద్వారా గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతి



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):వినాయక చవితి మండపాల్లో గణేష్ విగ్రహాల ఏర్పాటు చేసే వారు సింగిల్ విండో విధానం ద్వారా అనుమతులు పొందాలని ఆర్డీఓ అధికారి కె. లక్ష్మి శివజ్యోతి అన్నారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో గణేష్ ఉత్సవాలు అనుమతులు విధివిధానాలు అమలుపై సంబంధిత అధికారులతో రెవిన్యూ డివిజనల్ అధికారి కె.లక్ష్మి శివజ్యోతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజమహేంద్రవరం అర్బన్ పరిధికి మున్సిపల్ కమిషనర్, రూరల్ కు సంబంధించి రెవెన్యూ డివిజన్ అధికారి గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎక్కువ శాతం మట్టితో తయారు విగ్రహాలకు ప్రాధాన్యత నివ్వాలని, ఆదిశగా అనుమతి ఇచ్చే ముందే అధికారులు ఆయా ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించాలన్నారు. విగ్రహాల ఏర్పాటుకు పర్మిషన్ కు దరఖాస్తు చేసుకున్న వెంటనే వారు ఏర్పాటు చేసుకుని స్థలానికి వెళ్లి కమిటీ పరిశీలించాలని ఆమె సూచించారు. విగ్రహ ఏర్పాటులో రోడ్డుకి అడ్డంగా ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ఉండే విధంగా ఉన్నవాటికే అనుమతులు మంజూరు చేయాలన్నారు. గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసే పందిళ్ళలో కరెంటును అక్రమంగా వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మండల కేంద్రాలలో తాసిల్దార్ కార్యాలయంలో ఒక టీం గా ఏర్పాటు చేసుకొని పనిచేయాలని ఆమె అన్నారు అనుమతులు మంజూరు చేసే విషయంలో తేది, టైం పరిశీలించి సరిచూసుకోవాలని ఆమె అన్నారు నిమజ్జన సమయంలో ప్రభుత్వం గుర్తించిన పాయింట్ల వద్దని నిమజ్జనం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను ఆదేశించారు. నిమజ్జన సమయంలో ట్రాఫిక్ ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు నిమజ్జన చేసే ప్రదేశంలో భక్తులు ఎవరు ఎక్కువ లోతులోకి వెళ్లకుండా ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయాలన్నారు పొల్యూషన్ నివారించే దిశగా విగ్రహాల ఏర్పాటులో ఎక్కువగా మట్టి విగ్రహాలని ఏర్పాటు చేసే విధంగా కమిటీ వారికి తగు సూచనలు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పోలీస్, ఆర్.అండ్.బి, ఇరిగేషన్, దేవాదాయ, డిఎం అండ్ హెచ్ ఓ, పంచాయతీరాజ్, ఎక్సైజ్, ఫిషరీస్, అగ్నిమాపక, ట్రాన్స్కో, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వైద్య సేవలు ఉచితంగా అందించాలి



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్):ఎన్టీఆర్ ఆరోగ్య వైద్యశాల విషయంలో ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులు సమర్థవంతంగా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల ప్రతినిధులతో, అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా క్రమశిక్షణ కమిటీ సభ్యులతో కూడి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ అర్హత కలిగిన హెల్త్ కార్డు కలిగిన లబ్ధిదారులకు వైద్య సేవలు అందించడంలో , వైద్య పరీక్షలు నిర్వహించడంలో జవాబుదారితనంతో కూడి వ్యవహరించాల్సిందని స్పష్టం చేశారు. వైద్య సేవలు అందించే క్రమంలో లబ్ధిదారుల నుండి నగదు వసూల్ చేస్తున్నట్లు ఫిర్యాదుల వస్తున్నాయని అటువంటి వారి విషయంలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వైద్య సేవలు పరీక్షలు ఉచితంగా అందించాల్సి ఉంటుందన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య సేవల కోసం మూడు షిఫ్టుల్లో 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉంచాల్సి ఉంటుందన్నారు. ఆసుపత్రులలో పరిసరాలు పరిశుభ్రత సానిటేషన్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రశాంతి సూచించారు. ఆస్పత్రిలో వైద్య సేవలు అందించే క్రమంలో నగదు వసూలు ఫిర్యాదులు అందిన వాటికీ సంబంధించి బిల్లుల చెల్లింపులు నిలుపుదల చేస్తామని హెచ్చరించారు. వైద్య పరీక్షలు సేవలు కోసం ఎవరైనా ఆసుపత్రి వర్గాలు నగదు వసూలు చేస్తే వాటిని తిరిగి చెల్లింపులు చేయాలని కోరారు. రోగి డిశ్చార్జి చేసే సమయంలో 10 రోజులకు సరిపడే మందులు, రవాణా చార్జీలు ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వైద్య సేవలు అందించే సమయంలో నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. దంత వైద్య సేవలు అందించే క్రమంలో ఇంప్లాంట్స్, పరీక్షలు, ఇతర సేవలు అందించే క్రమంలో అదనపు రుసుములను ఎట్టి పరిస్థితుల్లోనూ వసూలు చెయ్యరదన్నారు. వైద్య మిత్రాలను నియమించడం, నిరంతర విద్యుత్, సీసీ కెమెరాల ఏర్పాటు, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం, స్టేషనరీ అందుబాటులో ఉంచాలన్నారు. వైద్య సేవలకు చెందిన సమగ్ర వివరాలు అప్లోడ్ చెయ్యాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మరింతగా ఎన్టీఆర్ వైద్య సేవలు అందించే క్రమంలో దృష్టి పెట్టాలని ఆదేశించారు.

**క్రమశిక్షణ కమిటీ సమావేశం:**

వైద్య సేవలు అందించే క్రమంలో నగదు వసూలు, సరియైన చికిత్స అందించడం లేదని, వైద్య పరీక్షల కోసం నగదు వసూలు, మౌలిక వసతులు కల్పించడం వాటిపై 11 ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు. వాటికీ సంబంధించి రెక్టిఫికేషన్ చర్యలు తీసుకోవడం జరిగిందనీ వైద్యే అధికారి వివరించారు. ఇటువంటివి పునరావృత్తం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత యాజమాన్యం పై ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ డా. పి ప్రియాంక, జిల్లా ఆరోగ్య అధికారి డా కే వెంకటేశ్వరరావు, డి సి



హెచ్ ఎస్ డా.ఎన్ పీ పద్మశ్రీ, , ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి ఎంచుకోవడం హర్షణీయం
### టీ టైం షాప్ ని ప్రారంభించిన నీలం మధు ముదిరాజ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వయం ఉపాధి ఎంచుకొని వ్యాపార రంగంలోకి ప్రవేశించడం హర్షనియమని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.గురువారం పటాన్ చెరువు మండలం పెద్దకంజర్ల గ్రామానికీ చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు సత్యానారాయణ ఏర్పాటు చేసిన టీ టైం షాప్ ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం ద్వారా తమ సొంత కాళ్లపై తాము నిలబడడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు.ఎన్ఎంఆర్ యువసేన సభ్యుడు ప్రారంభించిన ఈ వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆయన అభిలాషించారు.ఈ కార్యక్రమంలో భూపాల్ రెడ్డి, సంజీవ రెడ్డి,నరేష్ రెడ్డి, లక్ష్మణ్, యాదయ్య గౌడ్,నాగరాజు,ముత్యాలు,నాగభూషణం, లక్ష్మణ్, బాబు, విఘ్నేష్ కుమార్,శ్రీనివాస్ ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల సాగుతో రైతులకు లాభదాయకం




టేక్మాల్, (శుభోదయం న్యూస్):మెదక్ జిల్లా టేక్మాల్ మండలం చిరుధాన్యాల పంటల సాగుతో రైతులకు లాభం చేకూరుతుందని మిల్లెట్ మ్యాన్ ఆఫ్ ది తెలంగాణ వీరిశెట్టి తెలిపారు గురువారం మండల రైతు సహకార సంఘం ఎఫ్ పీ ఓ ఆధ్వర్యంలో టేక్మాల్ మండలంలోని బొడ్మట్ పల్లి పల్వంచ గ్రామాల్లో సాగు చేస్తున్న చిరుధాన్యాలైన కొర్ర పంట రైతుల సమక్షంలో పరిశీలన చేసి పలు సూచనలు అందించారు.గ్రామాల్లోని రైతులు చిరుధాన్యాల సాగుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు అధిక లాభాలు దిగుబడులు పొందాలంటే చిరుధాన్యాల పంటలైన కొర్రలు సజ్జలు రాగులు సాగుచేసి దిగుబడి పొందాలన్నారు. చిరుధాన్యాల సాగు కు అవసరమాగు విత్తనాలను రైతులకు ఎఫ్ పి ఓ సంఘం ద్వారా ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ పి ఓ సంఘం సీఈవో వెంకటేశం, డైరెక్టర్లు పెంటయ్య ,బీరప్ప, సుభాష్, సత్యయ్య, దత్తు., కృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టేక్మాల్ లో జాతీయ క్రీడ దినోత్సవ సందర్భంగా 2 కే రన్
### టియుడబ్ల్యూజే టేక్మాల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేత



టేక్మాల్, (శుభోదయం న్యూస్):జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన టేక్మాల్ లో గురువారం 2కే రన్ నిర్వహించారు. యువకులు, విద్యార్థులు, పలువురు నాయకులు 2కే రన్ లో పాల్గొన్నారు. టేక్మాల్ చౌరస్తా నుంచి ఉన్నత పాఠశాల వరకు 2కే రన్ కొనసాగింది. టేక్మాల్ మండల పీఈటీల ఆధ్వర్యంలో కొనసాగిన 2కే రన్ ఉత్సాహంగా కొనసాగింది. టేక్మాల్ చౌరస్తా నుంచి టేక్మాల్ ఉన్నత పాఠశాల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన వారికి టీయూడబ్ల్యూజే టేక్మాల్ ప్రెస్ క్లబ్ బహుమతులను అందజేసింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం మైదానంలో సమయం కేటాయించాలని, క్రీడల వల్ల శారీరక ధృఢత్వం పెంపొందుతుందన్నారు. అలాగే ఆరోగ్యానికి దోహదం చేస్తుందన్నారు. జర్నలిస్టులు సమస్యలపై వార్తలు రాయడంతోపాటు సామాజిక సేవాకార్యక్రమాలను చేయడం అభినందనీయమన్నారు. టీయూడబ్ల్యూజే టేక్మాల్ శాఖ జర్నలిస్టులు విద్యార్థులు, పాఠశాలల శ్రేయస్సుకు చేయూత అందించడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బోయిని యాదయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి ఆనంద్ కుమార్, సీనియర్ జర్నలిస్ట్ బాగయ్య, వెంకటేష్, పీఈటీలు మధు, నర్సింలు, నాయకులు వీరప్ప, రవి, నర్సింలు, తదిరులు ఉన్నారు.

## చెరువులు, కుంటలను కాపాడండి
### హైడ్రా అధికారులకు వినతిపత్రం
### అందచేసిన బీజేపీ సీనియర్ నాయకులు జి. రాఘవేంద్ర రెడ్డి



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): బొల్లారం మున్సిపల్ పరిధిలోని చెరువులు, కుంటలను కాపాడండి అంటూ హైడ్రా అధికారులకు బీజేపీ సీనియర్ నాయకులు జి. రాఘవేంద్ర రెడ్డి వినతిపత్రం అందచేశారు.బొల్లారం మున్సిపల్ పరిధిలో ఆక్రమణకు గురైతున్న చెరువులు, కుంటలను కాపాడాలని కోరుతూ హైడ్రా కార్యాలయం బుద్ధభవన్ లో గురువారం సంబంధిత అధికారులకు సంగారెడ్డి జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు జి. రాఘవేంద్ర రెడ్డి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ పఠాన్ చెరు నియోజకవర్గంలోని రింగ్ రోడ్డు లోపల ఉన్న బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలు ఆక్రమణకు గురైయ్యాయిని.రెవిన్యూ రికార్డు ప్రకారం గతంలో బొల్లారంలో 23 చెరువులు ఉండగా ప్రస్తుతం వాటి సంఖ్య సగానికి పడిపోయాయని, ప్రస్తుతం ఉన్న చెరువులను కూడా పలువురు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని,ఎఫ్టీఎల్,బఫర్ జోన్ లలో బహుళ అంతస్తుల నిర్మాణాలు జరిగి ఉన్నాయిని, ఇందులో పలువురు పారిశ్రామిక వాడకు చెందిన వారు పరిశ్రమల కోసం అక్రమించగా, మరికొందరు ప్రవేట్ వెంచర్లు వేసి బిల్డర్లు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారు.వీటిలో ముఖ్యంగా దామర చెరువు, ఎర్రకుంట(వర్రకుంట), కుడికుంట, కుమ్మరికుంట, కిష్టంకుంట, ఆసానికుంట, మాధవాని కుంట, కోమటి కుంట, రేళ్ళకుంట ఇలా మరికొన్ని కుంటలలో యదేచ్ఛగా అక్రమా నిర్మాణాలు చేపడుతున్నారు.ఈ విషయంపై పలుమార్లు చాలా మంది బొల్లారం మున్సిపల్ , రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులకు పిర్యాదు చేస్తున్నప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, పైగా పిర్యాదు చేసినవారికి బెదిరింపులు కూడా వస్తున్నాయి. కాబట్టి ఇప్పటికైనా తమరు స్పందించి ఆక్రమణకు గురైతున్న చెరువులు, కుంటలను కాపాడి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ పిర్యాదుతొ పాటు మా దగ్గర ఉన్న పలు వివరాలు, పేపర్లో వచ్చిన వార్తల కాపీలను జతచేయడం జరిగిందని ఈ వినతిపత్రంలో ఉన్నట్టు పేర్కొన్నారు.

## జహీరాబాద్ కు ఇండస్ట్రియల స్మార్ట్ సిటీ మంజూరు చేయడంపై హర్షం
### స్థానికులకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
### బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కు జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కేంద్రం ప్రభుత్వం ఇండస్ట్రియల్ స్మార్ట్ మంజూరు చెయ్యడం పట్ల భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు మన ప్రాంతానికి రావడం వరమని ఆమె అభివర్ణించారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మీడియాతో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదించిన 12 స్మార్ట్ సిటీల్లో జహీరాబాద్ స్థానం కల్పిచడం సంతోషకరమనన్నారు. ప్రధానమంత్రి నరేద్రమోదీ ఈ ప్రాంత అభివృద్ధి పట్ల ఉన్నచిత్తశుద్ధికి నిదర్శమని ఆమె స్పష్టం చేశారు. వికసిత్ భారత్ లో భాగంగా స్మార్ట్ సిటీకి కేంద్రం ఆమోదం తెలిపారని దీనిద్వారా రానున్న కాలంలో సుమారు 10 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వస్తాయని తద్వారా జహీరాబాద్ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని ఆమె వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. అటొమొబైల్, ఎలక్ట్రికల్ వస్తువులు, ఫుడ్ ప్రాసెసింగ్, మెషినరీ, మెటల్స్, నాన్-మెటాలిక్ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. సుమారు 3 వేల ఎకరాల్లో రూ. 2,500 కోట్ల వ్యయంతో స్మార్ట్ సిటీ ఏర్పాటు అవుతుందని తద్వారా రెండు లక్షలకు పైగా మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని పేర్కొన్నారు. తెలంగాణ-కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటయ్యే ఈ ప్రాజెక్టు ద్వారా తెలంగాణతోపాటు కర్ణాటకలోనూ పారిశ్రామికాభివృద్ధి మరింత వేగంగా ముందడుగు వేయనుందని గోదావరి అంజిరెడ్డి తెలిపారు. ఈ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని కేటాయించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయల్ కి, కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డికి, కేంద్ర హోంశాఖ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాములు. జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరావు కులకర్ణి, అసెంబ్లీ కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సారెడ్డి, సంగారెడ్డి కౌన్సిలర్ మందుల నాగరాజు, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ గిరి దేవాలయాన్ని సందర్శించిన రాష్ట్ర గవర్నర్



భువనగిరి ప్రతినిధి, (శుభోదయం న్యూస్): భువనగిరి పట్టణ శివారులోని నూతనంగా నిర్మించిన ప్రసిద్ధ దేవాలయం స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామిని గురువారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ పూజారులు ఆయనకు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ పరిసర ప్రాంతాలను కలియతిరిగారు. వారి వెంట యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తంగళ్ళపల్లి రవికుమార్, భువనగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.



## నేషనల్ స్పోర్ట్స్ డే..



దోమ, (శుభోదయం న్యూస్):భారత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడ దినోత్సవంలో భాగంగా ఉపాధ్యాయులకు క్రీడ పోటీలు నిర్వహించారు. కావున మోత్కూర్ ప్రాథమిక పాఠశాల నుండి ఆర్.రవి మరియు ఎ.అశోక్ వాలీబాల్ విభాగంలో పాల్గొని రెండవ బహుమతిని గెలుపొందారు.ఈ సందర్భంగా వారికి మోత్కూర్ ప్రాథమిక పాఠశాల తరుపున గ్రామం తరపున హృదయపూర్వక అభివందనాలు తెలియజేస్తున్నారు.

## పేకాట స్థావరం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి
### రూ 19100/-(పంతొమ్మిది వేల ఒక వంద)
### నగదు, 8 సెల్ ఫోన్లు, 7 బైక్ లు స్వాధీనం




మంచిర్యాల జిల్లా, (శుభోదయం న్యూస్): బెల్లంపల్లి మండల పరిధిలోని తాళ్ళ గురిజాల పోలీస్ స్టేషన్ పరిధి బుగ్గ గుట్ట సమీపం లోని మామిడి తోటలో రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మంచిర్యాల టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఎస్ఐ లచ్చన్న సిబ్బందితో కలిసి పేకాట స్థావరం పైన రైడ్ చేసి 8 మంది వ్యక్తులు, మరియు 19100/- రూపాయల నగదు, ఎనిమిది మొబైల్ ఫోన్లు,ఏడు బైక్ లు, పేక ముక్కలు పట్టుకోవడం జరిగింది. నిందితుల వివరాలు తొంగల వెంకటేష,చింతల రాజేందర్,ఉపేందర్ ,ఎం.డి హకీం ,ఉస్మాన్ మాచర్ల గట్టయ్య బెల్లంపల్లి.నాగనవేని నరేష్ ,శ్రీనివాస్.పట్టుబడిన వ్యక్తులను స్వాధీనం చేసుకున్న నగదు, బైక్ లు, సెల్ ఫోన్లు మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ కి అప్పగించరు.

## భీమారం హెల్త్ సబ్ సెంటర్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి,జిల్లా కలెక్టర్



మంచిర్యాల జిల్లా, (శుభోదయం న్యూస్): భీమవరం మండలం కేంద్రంలో కోటి 43 లక్షలతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ( ప్రైమరీ హెల్త్ సెంటర్ ), జైపూర్ మండలం వేలల్లో )20 లక్షల అంచనా వ్యయంతో హెల్త్ సబ్ సెంటర్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి,జిల్లా కలెక్టర్, ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే సర్కార్ లక్ష్యం...వైద్య వైద్యానికి మొదటి ప్రాధాన్యత.. చెన్నూర్ నియోజకవర్గంలో రెండు పీహెచ్ సి లు ఒక సబ్ సెంటర్ మంజూరయ్యాయి నిధులు కూడా డిహెచ్ఎం ఓ కు వచ్చాయిభీమారంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణం ను ఆరు నెలల్లో పూర్తి చేస్తాం.. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సులభతరమవుతుది... 10 ఏళ్లలో ఎలాంటి అభివృద్ధి పనులుజరగలేదు, కేతన పెల్లి, మందమర్రి, చెన్నూరు మున్సిపాలిటీ ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదు... రోడ్ సైడ్, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.. మూడు మున్సిపాలిటీలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించిన,డ్రన్స్ రోడ్డు నిర్మిస్తా మందమర్రి మున్సిపాలిటీ లోని ఊరు మందమర్రిలో. 155 లక్షల డి ఎఫ్ టి ఫండ్స్ సైడ్ డ్రోన్స్ నిర్మిస్తాం అని తెలిపారు.



## ఆసిఫాబాద్ లో ఘనంగా కొట్నాక భీమ్రావు 22వ వర్ధంతి....



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా (శుభోదయం న్యూస్)ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజన శాఖ మంత్రిగా వ్యవహరించిన ప్రస్తుత కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా వాసి రాజ్ గోండ్ కోట్నాక్ భీమ్రావు 22వ వర్ధంతిని అసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన నాయకులు ఆయన సేవలను కొనియాడుతూ కోట్నాక భీమ్ రావు నీ ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నేటి తరం నాయకులు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అసిఫాబాద్ రాజ్ గోడు సేవా సమితి రాయి సెంటర్ ఆదివాసి సంఘం తదితరులు ఉన్నారు

## బెజ్జూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా (శుభోదయం న్యూస్):బెజ్జూరు మండల కేంద్రంలో ఈరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డెంగ్యూ జ్వర బాధితులను పరావ ర్శించరూ. అలాగే డెలివరీలు ఎక్కువ సంఖ్యలో జరిగేట్టు చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను సిబ్బందిని ఆదేశించరూ.ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం,భాజపా జిల్లా ఓబీసీ మోర్చ అధ్యక్షుడు చప్పిడి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు ఉమ్మేర బాలకృష్ణ, జాడి దిగంబర్, జునగరి మధుకర్, మాజీ జడ్పీటిసి ఎల్ములె మల్లయ్య,మాజీ ఎంపిపి కొప్పుల శంకర్, మాజీ వైస్ ఎంపిపి తాళ్ళ రామయ్య మరియు భాజపా నాయకులు, కార్యకర్తలు,మండల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## జాతీయ క్రీడా దినోత్సవం కార్యక్రమాలలో పాల్గొన్న -జిల్లా పాలనధికారి వెంకటేష్ దోత్రే- జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు



కమురం భీం ఆసిఫాబాద్ జిల్లా (శుభోదయం న్యూస్ ):భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని గురువారం రోజున జిల్లా ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో క్రికెట్ మ్యాచ్ ను నిర్వహించడం జరిగింది.ముందుగా మేజర్ ధ్యాన్ చంద్ ఫోటోకి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే పూలమాల అలంకరించి క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడల్లో మొత్తం నాలుగు టీములుగా విభజించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ ఎలెవన్ టీం,జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీస్ ఎలెవన్ టీం, జిల్లా డీఎఫ్ఓ ఆధ్వర్యంలో టీచర్స్ ఎలెవన్ టీం మరియు మీడియ పాత్రికేయ మిత్రులది ఒకటి. మొత్తం నాలుగు టీమ్ ల మధ్య క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది.మొదటగా పోలీస్ టీం మరియు మీడియా టీం మధ్య మ్యాచ్ నిర్వహించడం జరిగింది దానిలో పోలీస్ టీం విజేతగా నిలిచింది , అనంతరం రెవెన్యూ టీం మరియు టీచర్స్ టీం మధ్యలో మ్యాచ్ నిర్వహించారు, దానిలో టీచర్ టీం గెలవడం జరిగింది. అనంతరం పోలీస్ టీం మరియు టీచర్ టీమ్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ లో పోలీస్ టీం విజేతగా నిలవడం జరిగింది. జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రె మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం కారణంగా ఈరోజు స్నేహపూర్వక వాతావరణం లో క్రిడలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరు కూడా క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని తెలియజేశారు.జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శారీరక శ్రమతో పాటు మానసిక ఉల్లాసం కోసం క్రీడలను ఎంచుకోవాలని, క్రీడల వల్ల మానసికంగా బలంగా ఉండటం జరుగుతుందని, మంచి వ్యక్తిత్వ వికాసం పెంపొందిస్తాయని, క్రీడలు ఆటలు కాబట్టి ఆటలు ఆడడం ఎవరికైనా ఆనందంగా ఉంటుందని తెలియజేశారు. ఆటల్లో గెలుపు ఓటములు సహజం అని, నిజ జీవితంలో కూడా వీటిని ప్రతి ఒక్కరు అలవర్చు కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి ఐఏఎస్, జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ బత్రేవాల్ ఐఎఫ్ఎస్, ఉన్నత అధికారులు, పాత్రికేయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యుల ఆకస్మితంగా దాడులు
### ఇద్దరు నకిలీ వైద్యులు అరెస్ట్



మంచిర్యాల జిల్లా, (శుభోదయం న్యూస్): చెన్నూరు నియోజకవర్గంలోని భీమారం మండలంలోని పలు ప్రథమ చికిత్స కేంద్రాలపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు ఆకస్మితంగా పలు దాడులు నిర్వహించాగా మండలంలోని పలు నకిలీ వైద్యశాలను గుర్తించి వాటికి ప్రథమ చికిత్స బాగా నిర్వహించడానికి



సంబంధించినటువంటి ఎలాంటి అర్హతలు పత్రాలు లేకున్నప్పటికీ కూడా ప్రజలను మాయమాటలతో నమ్మిస్తూ పెద్ద వైద్యశాలగా చూపిస్తూ యదేచ్ఛగా నడుపుతున్నటువంటి శ్రీ కిరణ్ హాస్పిటల్ కి సంబంధించిన బండారి లక్ష్మణ్, భీమారం చెందిన రంజిత్ కుమార్, అనున్నటువంటి ఇద్దరు నకిలీ వైద్యులను అరెస్టు చేశారు.

### శ్రీవారి భక్తులకు మరింత పారదర్శకంగా
# లడ్డూ ప్రసాదాలు : టీటీడీ అదనపు ఈవో

తనకల్లు( శుభోదయం న్యూస్): దళారుల బెడదను అంతం చేయడమే లక్ష్యంగా, శ్రీవారి భక్తులకు విక్రయించే లడ్డూ ప్రసాదాలను మరింత పారదర్శకంగా విక్రయించేందుకు టీటీడీ చర్యలు చేపట్టినట్లు అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి చెప్పారు.తిరుమలలో అన్నమయ్య భవనం వెలుపల మీడియా ప్రతినిధులతో గురువారం అదనపు ఈవో మాట్లాడుతూ, దర్శనం టోకెన్లు లేని భక్తులకు ఆధార్ తో లడ్డూ ప్రసాదాలు విక్రయించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కొన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లతో పాటు, కొన్ని ఎలక్ట్రానిక్ మీడియా ఛానెల్‌లలో ప్రసారమవుతున్న నిరాధార ఆరోపణలు భక్తులు నమ్మవద్దని ఆయన కోరారు.అదనపు ఈవో మాట్లాడుతూ....సామాన్య భక్తుల ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశారు.ఇందులో భాగంగా గురువారం ఉదయం నుండి దర్శనం టోకెన్లు లేని భక్తులు లడ్డూ కౌంటర్లలో తమ ఆధార్ కార్డును నమోదు చేసుకొని రెండు లడ్డూలు పొందవచ్చు.ఇందుకోసం లడ్డూ కాంప్లెక్స్ లో ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేశారు. 48 నుండి 62 నెంబర్ల కౌంటర్లలో భక్తులు ఈ లడ్డూలు పొందవచ్చు.అయితే దర్శనం టోకెన్లు లేదా టిక్కెట్లు కలిగిన భక్తులు ఒక ఉచిత లడ్డూతో పాటు గతంలోవలే అదనపు లడ్డూలు కొనుక్కోవచ్చు.టోకెన్స్ లేదా టిక్కెట్లు కలిగిన భక్తులు లడ్డూల లభ్యతను బట్టి ఒక ఉచిత లడ్డూ తో పాటు 4-6లడ్డూలను కొనుక్కోవచ్చు.గతంలో కొందరు దళారులు లడ్డూలు కొనుగోలు చేసి, భక్తులకు అధిక ధరల విక్రయించినట్లు టీటీడీ గుర్తించింది.దీనిని అరికట్టేందుకు గురువారం నుండి రోజువారీ టోకెన్ లేని ప్రతి భక్తునికి ఆధార్ పై రెండు లడ్డూలు మాత్రమే ఇవ్వాలని టీటీడీ నిర్ణయించింది.కావున ఈ విషయాన్ని భక్తులు గమనించి టీటీడీకి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తోంది.

# విజన్ లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



యాడికి ఆగస్టు 29 (శుభోదయం న్యూస్)మండల కేంద్రంలో ఉన్న ఉన్న విజన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు ఘనంగా తెలుగు భాషా దినోత్సవం ను నిర్వహించడం జరిగింది..గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం తెలుగు భాషా దినోత్సవం ను జరుపుకుంటున్నందున విజన్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి టెంకాయ సమర్పించి నివాళులు



అర్పించారు...తదుపరి తెలుగు పద్యాలు,పాటలు,కవులు వారి రచనల గురించి చర్చ, తెలుగులో వక్తృత్వ పోటీలు, పరమానందయ్య శిష్యుల కథలు మొదలైన అనేక కార్యక్రమాలను విద్యార్థుల చే నిర్వహించడం జరిగింది...విజన్ విద్యా సంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి తెలుగు వ్యవహారిక భాష కొరకు ఎంతో శ్రమించారని,తెలుగు సాహిత్యానికి ఎంతో చేశారని,అలాగే తెలుగు సాహితీ చరిత్ర గురించి వివరిస్తూ స్త్రీల కోకిల కంఠములలో,కర్షక శ్రామిక స్వేదములో,తెలుగు పండుగలలో తెలుగు సాహిత్యం మరియు గొప్పదనం గురించి తెలుస్తుందని, మాతృదేవి,మాతృ భూమి,మాతృ భాష ఈ మూడింటి ఔన్నత్యం, మాతృ శబ్దం వింటే మనసు పులకిస్తుందని "దేశ భాష లందు తెలుగు లెస్స" అని వివరించారు...అలాగే వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది...తదుపరి తెలుగు ఉపాధ్యాయుడు ఓంకార్ ని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విజన్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

### నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష కొరకు
# దరఖాస్తు కు చివరి తేదీ సెప్టెంబర్ 19

తనకల్లు (శుభోదయం న్యూస్): నవోదయ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకొనుటకు రేపు నెల అనగా సెప్టెంబర్ 19 చివరి తేదీ గా ప్రకటించారు. దీనికి అర్హతలు ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అయి ఉండాలి.దరఖాస్తులు ఆన్లైన్లో దరఖాస్తు చేయడానికి విద్యార్థి ఆధార్ కార్డు, ఫోటో, విద్యార్థి సంతకం, తల్లి/తండ్రి సంతకం, మరియు నవోదయ వైబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసి పూర్తి చేసిన దరఖాస్తు ఫారం కలిగి ఉండాలి. నవోదయ పరీక్షను 2025 జనవరి 18వ తేదీన నిర్వహిస్తారు.

# చాంద్ ఖాన్ మక్త గ్రామస్తులకు ముత్యాల తలంబ్రాల పంపిణి

### రామకోటి రామరాజు కృషి అమోఘమని గ్రామస్తుల సన్మానం



సిద్దిపేట జిల్లా, (శుభోదయం న్యూస్): సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం లోని శ్రీరామకోటి భక్త సమాజం చేస్తున్న సేవకు గాను 100కిలోల ముత్యాల తలంబ్రాలను భద్రాచల దేవస్థానం అందించింది. వీటిని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మంది భక్తులే లక్ష్యంగా పంపిణి చేస్తున్నారు. గురువారం నాడు వర్గల్ మండలం చాంద్ ఖాన్ మక్త గ్రామస్తులకు హనుమాన్ మందిరం వద్ద ముత్యాల తలంబ్రాల విశిష్టత



తెలియకజేసి భక్తులకు అందజేశారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడి గ్రామస్తులందరు కూడ పెద్ద ఎత్తుల రామనామాన్ని స్మరిస్తూ గోటితో ఒడ్లను ఓలిచి భద్రాచల కల్యాణనికి అందించారు. వారి రామ భక్తి అమోఘం అన్నారు. అందుకే తిరిగి వారికీ కల్యాణ ముత్యాల తలంబ్రాలు అందిస్తునన్నారు. ఈ సందర్భంగా తలంబ్రాలు అందుకున్న భక్తులు మాట్లాడుతూ రామకోటి రామరాజు కృషి, పట్టుదల వల్ల మా గ్రామానికి మొదటి సారిగా ముత్యాల తలంబ్రాలు రావడం మా అదృష్టం అని రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు.

### జగన్ సర్కార్లో ప్రభుత్వ వైద్యశాలల
# అభివృద్ధి శూన్యం: మంత్రి డోల



టంగుటూరు, (శుభోదయం న్యూస్): జగన్ సర్కార్ ప్రభుత్వంలో ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి శూన్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి గురువారం జరిగిన మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరాయకొండలో 30 పడకల ఆసుపత్రిని 6 పడకల ఆసుపత్రిగా చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఇదిలా ఉండగా తమ ప్రభుత్వ హయాంలో కొత్తగా ఏర్పడే ఆసుపత్రుల్లో కూడా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసే విధంగా ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం చేసినట్లు గుర్తు చేశారు. వసతులు లేకుండా పిల్లల భవిష్యత్తును ఇబ్బందులకు గురి చేయాలనే ఆలోచన తమకు లేదని ఆయన స్పష్టం చేశారు. ఇండియన్ మెడికల్ కౌన్సిల్ లో కేంద్రం మనకు ఇచ్చే విధానాలతో ముందుకు పోతామన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ను పూర్తిగా నిర్వీర్యం చేసిన వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఔట్సోర్సింగ్ లో కేవలం తన సొంత వ్యక్తులకు ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా శానిటేషన్ భ్రష్టు పట్టిందని దీనికి కారణం గత వైసిపి పాలకులేనని మంత్రి వీరాంజనేయ స్వామి అన్నారు.

### వైద్యవిద్య కోర్సుల అడ్మిషన్లలో స్థానికత వివాదం..
# తీర్పు వచ్చేవారానికి వాయిదా!



ఎంబీబీఎస్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్లకు సంబంధించి స్థానికత వివాదంపై పూర్తిస్థాయి వాదనలను విన్న హైకోర్టు తీర్పును వాయిదా వేసింది.ఈ పిటిషన్లకు సంబంధించి రాతపూర్వక వాదనలు సమర్పించాలనుకున్న వారికి శుక్రవారం వరకు గడువు ఇచ్చింది. ఈ పిటిషన్లపై వచ్చే వారం తీర్పు వెలువరిస్తామని, అప్పటివరకు స్థానికత వివాదంతో దరఖాస్తులను తిరస్కరించకుండా స్వీకరించాలని కాళోజీ నారాయణరావు వైద్య విశ్వవిద్యాలయానికి ఆదేశాలు జారీ చేసింది. మెడికల్ అడ్మిషన్లపై నిబంధనలను సవరిస్తూ రూల్ 3ఏను చేర్చుతూ ప్రభుత్వం గత నెల 19న జారీ చేసిన జీవో 33ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణను కొనసాగించింది.ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనల సవరణ వల్ల స్థానికులకే ఎక్కువ నష్టం వాటిల్లుతోందని పిటిషన్ల తరఫున సీనియర్ న్యాయవాదులు బి.మయూర్‌రెడ్డి, డీవీ సీతారాంమూర్తి ధర్మాసనానికి తెలిపారు. ఇతర రాష్ట్రాలవారితోపాటు భారతీయ మూలాలున్న ప్రవాస భారతీయులు ఇక్కడ 4 ఏళ్లు చదువుకుంటే 85శాతం స్థానిక కోటా కింద అవకాశం దక్కించుకుంటారన్నారు. దీనివల్ల తెలంగాణలో పుట్టి పెరిగిన వారికి నష్టం వాటిల్లుతోందని, స్థానిక కోటా ఇక్కడ నివాసం ఉన్నవాళ్లకే అడుగుతున్నామని చెప్పారు. ఉద్యోగుల బదిలీ, మెరుగైన విద్య కోసం ఇంటర్ మరో రాష్ట్రంలో చదువుకున్న తెలంగాణ విద్యార్థి స్థానికుడు కాదనడం సరికాదన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ ఉద్యోగుల పిల్లలకు అవకాశం ఇస్తామన్న ప్రభుత్వం.. ప్రైవేటు ఉద్యోగుల పిల్లలకు నిరాకరించడం వివక్ష చూపడమేనని వాదించారు. తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకూడదన్న ఉద్దేశంతోనే ఈ జీవో తీసుకొచ్చినట్లు అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం యూనివర్సిటీల పరిధిలోని స్థానిక కోటా రద్దయినందున నిబంధనల సవరణ తప్పనిసరి అయిందన్నారు. నిబంధనలు తీసుకువచ్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పు వాయిదా వేసింది.

### కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారానికి నిధులు..
# రాహుల్ కంటే ఆయనకే అధికం!



దిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తమ అభ్యర్థుల కోసం వెచ్చించిన ప్రచార వ్యయాల వివరాలను తాజాగా వెల్లడించింది. ఒక్కోస్థానంలో ఎవరికి ఎంత కేటాయించిందో ఎన్నికల కమిషన్‌కు వివరించింది.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కంటే మరో నేతకే ఎక్కువ ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. హిమాచల్‌ప్రదేశ్‌లోని మండీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన విక్రమాధిత్య సింగ్ ప్రచారానికి రూ.87 లక్షల వరకు వెచ్చించినట్లు పేర్కొంది.రాహుల్ గాంధీ ప్రచారం కోసం రూ.70 లక్షల ఖర్చు చేయగా.. విక్రమాదిత్యకు అంతకంటే ఎక్కువగా వెచ్చించింది. అయితే.. రాహుల్ కేరళలోని వయనాడ్, యూపీలోని రాయ్‌బరేలీ నుంచి పోటీకి దిగడంతో ఆయన ప్రచారానికి దాదాపు రూ. 1. 40 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపింది. కానీ, మండీలో భాజపా తరఫున బరిలోకి దిగిన కంగనా రనౌత్ చేతిలో విక్రమాదిత్య ఓడిపోయారు.అమేఠీలో భాజపా సిట్టింగ్ ఎంపీ స్మృతి ఇరానీపై పోటీకి దిగిన కిశోరీ లాల్ ప్రచారానికి రూ.70 లక్షలు ఖర్చు చేసింది. కేసీ వేణుగోపాల్ (కేరళ), మాణికం ఠాగూర్ (తమిళనాడు) నుంచి పోటీకి దిగిన వారికి కోసం కూడా ఒక్కొక్కరికి అంతే మొత్తాన్ని కేటాయించినట్లు ఈసీకి తెలిపింది. సీనియర్ నేతలు ఆనంద్ శర్మ, దిగ్విజయ్ సింగ్‌ల ప్రచారానికి వరుసగా రూ. 46 లక్షలు, రూ.50 లక్షలు వెచ్చించింది.ఎన్నికల్లో అభ్యర్థుల ప్రచారానికి కేటాయించాల్సిన మొత్తాన్ని పెంచాల్సిందిగా కేంద్రానికి 2022లో ఈసీ సిఫార్సు చేసింది. దీని ప్రకారం.. రూ. 70 లక్షల నుంచి రూ. 95 లక్షలకు పెంచింది. అదే విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే వారి ప్రచారం కోసం రూ. 28 లక్షల నుంచి రూ. 40 లక్షలకు పెంచింది.

### కృష్ణమ్మ హొరు..
# శ్రీశైలం జలాశయం 10 గేట్లు ఎత్తివేత



కృష్ణమ్మ మరోసారి పరవళ్లు తొక్కుతోంది. శ్రీశైలం జలాశయానికి వరదనీరు భారీగా వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం 10 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి దిగువన ఉన్న నాగార్జున సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు... ప్రస్తుతం డ్యామ్‌కు ఇన్ ఫ్లో 2,86,434 క్యూసెక్కులు ఉండగా.. 10 గేట్లు ఎత్తడంతో ఔట్ ఫ్లో 3,48,235 క్యూసెక్కులుగా ఉంది. ఇక, శ్రీశైలం డ్యామ్ పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా..



ప్రస్తుత నీటిమట్టం 884.80 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 214.3637 టీఎంసీల నీటినిల్వ ఉంది. కుడి గట్టు జలవిద్యుత్ కేంద్రంతో పాటు.. ఎడమ గట్టు జల విద్యుత్ కేందంలోనూ విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.శ్రీశైలం ప్రాజెక్టు దిగువన ఉన్న నాగార్జునసాగర్ కూడా కూడా నిండు కుండలా మారింది. పై నుంచి భారీగా వరద వస్తుండడంతో అధికారులు 20 గేట్లు ఎత్తి కిందికి నీటిని వదులుతున్నారు. ప్రాజెక్టుకు 2లక్షల 10వేల 408 క్యూసెక్కులు ఇన్ ఫ్లో వస్తుండగా.. 2 లక్షల క్యూసెక్కుల ఔట్ ఫ్లో కొనసాగుతోంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులుకాగా.. ప్రస్తుత నీటిమట్టం గరిష్ఠస్థాయిలోనే ఉంది. శ్రీశైలం, నాగార్జునసాగర్ గేట్లు తీయడంతో చూడడానికి చాలా మంది పర్యాటకులు వస్తున్నారు.

# అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన భారత పేసర్



టీమ్‌ఇండియా లెఫ్టార్మ్ పేసర్ బరీందర్ శ్రాన్ అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు.31 ఏళ్ల శ్రాన్ భారత్ తరఫున ఆరు వన్డేలు ఆడి ఏడు వికెట్లు, రెండు టీ20లు ఆడి ఆరు వికెట్లు పడగొట్టాడు. టీ20ల్లో భారత్ తరఫున అరంగేట్రంలో అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన చేసిన రికార్డు బరీందర్ పేరిట ఉంది. 2016 జూన్ 20న ధోనీ నాయకత్వంలో జింబాబ్వేపై తొలి టీ20 మ్యాచ్ ఆడిన ఈ పేసర్.. 10 పరుగులే ఇచ్చి నాలుగు వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు.ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, ముంబయి ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిథ్యం వహించాడు. 2019లో ముంబయి ఇండియన్స్ ఛాంపియన్‌గా నిలిచిన జట్టులో ఇతడు సభ్యుడిగా ఉన్నాడు. 2015-2019 మధ్య ఐపీఎల్‌లో మొత్తం 24 మ్యాచ్‌లు ఆడి 9.40 ఎకానమీతో 18 వికెట్లు తీశాడు. అతడు చివరగా 2019లో ఫస్ట్ క్లాస్ మ్యాచ్, 2021లో లిస్ట్-ఎ మ్యాచ్ ఆడాడు. శ్రాన్ మొదట్లో బాక్సర్.. తర్వాత క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు.

# బంగ్లా హింసాత్మక ఘటనల్లో వెయ్యి మందికిపైగా మృతి



ఢాకా: బంగ్లాదేశ్‌లో ఇటీవల చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల్లో మరణించిన వారి సంఖ్య 1000 దాటినట్లు తాత్కాలిక ప్రభుత్వం వెల్లడించింది. పోలీసుల రబ్బరు బుల్లెట్ల కాల్పుల్లో 400 మంది చూపు కోల్పోయారని తెలిపింది.పలు ఆసుపత్రుల్లో ఉన్న బాధితులను పరామర్శించిన తాత్కాలిక ఆరోగ్య సలహాదారు నుర్జహాన్ బేగం..ాధితుల్లో పోలీసులు, విద్యార్థులు, సాధారణ పౌరులు ఉన్నారన్నారు.కంటి చూపు కోల్పోయిన బాధితుల చికిత్స కోసం అమెరికా కేంద్రంగా పనిచేసే ఓ స్వచ్ఛంద సంస్థతో సంప్రదింపులు జరుపుతున్నామని నుర్జహాన్ బేగం పేర్కొన్నారు. సాధ్యమైనంత త్వరగా వైద్యులను బంగ్లాదేశ్‌కు రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. హింసాత్మక ఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల బాధ్యతను తమ ప్రభుత్వం